# మెహెర్‌బాబా



సంపుటి :25 సంచిక: 10 హైదరాబాద్ 2026 జనవరి పేజీలు 40

Please visit : www.srimeherbaba.com విడిప్రతి 20/-

# కొత్త పుస్తకం




అవతారుని జీవిత చరిత్రలో 1929– 1931 నడుమ జరిగిన అనేక ఆసక్తికర సంఘటనల్ని ప్రముఖ జర్నలిస్టు శ్రీ మల్లాది రామారావు 'మెహెరీశం' రెండవ సంచికలో గ్రంథస్తం చేశారు. భావుజీ విరచిత 'లార్డ్ మెహెర్' ఆంగ్ల గ్రంథానికి కేవలం తెలుగు అనువాదంగా కాక అనుసృజన రచనగా శ్రీ మల్లాది చేపట్టారు. ప్రతిఒక్కరూ తప్పక చదవవల్సిన గ్రంథం. **మొత్తం పుటలు 526. పుస్తకం ఖరీదు రూ. 300/-.**

**పుస్తక ప్రతుల కోసం కేరాఫ్ మెహెర్‌బాబా పత్రిక, – మొబైల్ 99595 53218.**

## బాబా సందేశం

ప్రపంచంలో హిపోక్రసీ పరాకాష్ఠకు చేరింది.
ఆ కపటత్వాన్ని నాశనం చేసేందుకే నేను వచ్చాను.
భౌతికంగా ప్రపంచం పరిఢవిల్లుతోంది.
ఐతే, మానవాళి నైతికంగా, ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందాలి.

**- 1968 డిసెంబర్ 15**

**గౌరవ సంపాదకులు**
**మల్లాది కృష్ణానంద్**
**99595-53218,**
**malladisukku@gmail.com**

*వ్యవస్థాపకులు:*
**శ్రీ దశిక ప్రసాదరావు**

## లోపలి పేజీలలో...

| | | |
|---|---|---|
| 1. | సంపాదకీయం | 5 |
| 2. | చరిత్ర జ్ఞాపకం | 6-16 |
| 3. | తెలుగు పెద్దల జ్ఞాపకాలు | 17-18 |
| 4. | నివాళి | 19 |
| 5. | లార్డ్ మెహెర్ | 20-23 |
| 6. | మా మాటలు | 24-26 |
| 6. | మెహెరుని తారకమంత్రం | 27-28 |
| 7. | మహిళా ప్రేమిక సహవాస్ | 29 |
| 8. | విరాళాలు | 30-31 |
| 8. | జమా ఖర్చులు | 32 -34 |
| 9. | మీరందరూ నా పిల్లలు | 35-38 |
| 10. | విశాఖ చిత్రమాలిక | 39 |
| 11. | జీవిత సభ్యులు | 40 |

**ఉత్తర ప్రత్యుత్తరాలకు**
ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం. 32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్-500 087
ఫోన్: 99595-53218

**ముఖచిత్రం**
**గురుప్రసాద్ నుండి మెహెరాజాద్‌కు తిరుగుప్రయాణం**
**1968 జూలై 01**

**మీ వ్యాసాలు, ఇతర సమాచారం మాకు ప్రతినెల 10వ తేది లోపల పంపవలసింది. పత్రికను ప్రతినెలా 26న పోస్టు చేస్తున్నాం. 28వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.**

Please visit : www.srimeherbaba.com

# యాప్రాల్‌లో ఏకనామం



**2025 ఫిబ్రవరి 8, రెండవ ఆదివారం, ఉదయం 5 నుండి సా. 5 వరకూ, ప్లాట్ నెం. 32, గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్, యాప్రాల్, సికింద్రాబాద్‌లో** బాబా ఏకనామం ఏర్పాటు చేయడమైంది. బాబా ప్రేమికులందరూ వీలుచేసుకుని ఈ ఏకనామంలో తప్పక పాల్గొనవల్సిందిగా శ్రీ మల్లాది కృష్ణానంద్ కోరుతున్నారు.

యాప్రాల్ చేరుకోవడానికి సికింద్రాబాద్‌లో వున్న పాస్‌పోర్టు ఆఫీసు నుండి బస్సు నంబరు 24, 24బి (యాప్రాల్‌లోని వాటర్ ట్యాంక్ స్టేజి,) ప్రతి ఐదు నిముషాలకు వుంది. కాగా, సొంత వాహనాలలో వచ్చే వారు తిరుమలగిరి జంక్షన్ నుంచి యాప్రాల్ వాటర్ ట్యాంక్ స్టేజి నుండి అర్ధ కిలోమీటరు దూరంలో గోదావరి గార్డెన్సు, ప్లాట్ నంబరు 32 ఉంది. **ఏకనామంలో కొన్ని క్షణాలైనా పాల్గొనాలనుకోవడం అవతారుడు కల్పించిన ఒక మహత్తర అవకాశంగా భావించాలని, బాబా ప్రేమికులందరూ తప్పక హాజరు కావల్సిందిగా శ్రీ మల్లాది కృష్ణానంద్ (99595–53218) కోరుతున్నారు.**

# హైదరాబాద్ నుండి మెహెరాబాద్

మెహెరాబాద్‌కు సొంత కార్లు, ఇతర వాహనాలలో వెళ్ళదల్చిన వారు హైదరాబాద్ నుండి ముంబాయి జాతీయరహదారిపై ఈ క్రింది మార్గంలో వేగంగా సురక్షితంగా ప్రయాణించే వీలుంది. ఆ మార్గం ఇలా వుంది. గమనించగలరు.

**1. పటాన్‌చెరువు–** సంగారెడ్డి క్రాస్ రోడ్, జహీరాబాద్, హుమ్నాబాద్, ఉమర్‌గాం, నల్‌దుర్గ్, షోలాపూర్, టింబర్నీ, కుద్రేముఖ్, డోండ్, మెహెరాబాద్, అహమ్మద్‌నగర్. (సుమారు 550 కిమీ). **ఇది షోలాపూర్ – పూణే జాతీయ రహదారి.**

**2. రెండవ మార్గంలో** పటాన్‌చెరువు – సంగారెడ్డి క్రాస్ రోడ్, జహీరాబాద్, హుమ్నాబాద్, ఉమర్‌గాం, నల్‌దుర్గ్, షోలాపూర్, టింబర్నీ, కర్మాలా మీదుగా మెహెరాబాద్. (530 కిమీ). **ఈ రహదారి భేషుగ్గా ఉంది.**

సంపాదకీయం

## చర్విత చర్వణంగా

# బాబా సందేశాలు

**2026 జనవరి తర్వాత బాబా కార్యక్రమాలు వాడవాడలా పెద్దఎత్తున నిర్వహించనున్నారు.** ఈ కార్యక్రమాల ఏర్పాటు గురించి, 1962 నవంబరు 3న బాబా తన ప్రేమికులకు ఒక చక్కని సందేశం ఇచ్చారు. ఆ సందేశంలో బాబావారు ఏమన్నారంటే,

**"మీకు నేను ఎలాంటి సందేశాలు ఇవ్వనని పలుమార్లు చెప్పాను. ఐనప్పటికీ, నాకు ఇష్టంలేని** పనినే తిరిగి చేయవల్సివస్తోంది. ఇలా ఎందుకు అంటే, మీలో చాలామంది నాకు ఇష్టం లేని పనిని చేస్తున్నారు కాబట్టి", అని స్పష్టంగా ప్రకటించారు.

**ఇది ప్రాక్-పశ్చిమ సమావేశాలకు తూర్పు-పశ్చిమ దేశాల నుంచి హాజరైన వేలాదిమంది** ప్రేమికులను ఉద్దేశించి బాబావారిచ్చిన వీడ్కోలు సందేశం. ఈ సంచికలో చివరాఖరి పేజీలలో **'మీరందరూ నా పిల్లలు'** అనే శీర్షికతో పూర్తి సందేశాన్ని ప్రచురించడమైంది.

***

**అవతారుని 57వ అమరతిథికి 2026 జనవరి 31న మెహెరాబాద్ విచ్చేస్తున్న ప్రేమికులందరూ** మెహెర్‌బాబా చెప్పిన మాటలు గుర్తుచేసుకుందాం. బాబావారిలా అన్నారు.

**"మెహెరాబాద్ నుండి తిన్నగా మీ ఇళ్ళకు వెళ్ళండి. మీతో పాటు మీ ఇళ్ళకు నన్ను మీ** హృదయాల్లో పదిలంగా తీసుకెళ్ళండి. మెహెరాబాద్‌కు రావడమంటే అది తీర్థయాత్రలకే తీర్థయాత్రని గమనించండి", అన్నారు. ఇది అవతారుని ఆదేశం.

**జనవరి 31న అవతారుని అమరతిథికి మెహెరాబాద్ దాకా రాలేకపోయినవారు, తమకు** దగ్గర్లోని స్థానిక బాబా కేంద్రాలలో ఏర్పాటు చేసిన అమరతిథి కార్యక్రమాలలో పాల్గొన వల్సింది. ముఖ్యంగా, మధ్యాహ్నం 12 నుండి 12.15 వరకూ అవతారుని నామస్మరణతో మౌనం పాటించవల్సింది. 1969 జనవరి 31న అవతార్ మెహెర్‌బాబా మ. 12 గంటల ప్రాంతంలో తన భౌతిక దేహాన్ని త్యజించారు. ఆ సమయంలో బాబా ప్రేమికులు వారెక్కడున్నా, వీలుచేసుకుని బాబా నామస్మరణలో గడపటం మరచిపోవద్దు.

**ఇదొక మహత్తర అవకాశంగా భావించవల్సింది.**

***

**బాబావారిచ్చిన ఈ సందేశాలు చర్విత చర్వణంగా స్మరించుకుందాం.**
**ఇవి భగవన్మార్గంలో వున్న వారందరికీ ప్రాత:స్మరణీయం కావాలి!**

***

## 57వ అమరతిథి సందర్భంగా

# చరిత్ర జ్ఞాపకం

**మెహెరీశంలో 1968 జనవరి నుండి పలు జ్ఞాపకాలను గుర్తుచేసుకుందాం, సంక్షిప్తంగా**



### 1968 జనవరి 20.

**అప్పటికే బాబా కఠిన ఏకాంతవాసంలో ఉన్నారు. 1968 మార్చి వరకూ బాబా తన ఏకాంతవాసాన్ని** కొనసాగిస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఒక సర్క్యులర్‌ని విడుదల చేయమని కార్యదర్శి ఆదీ కె ఇరానీని ఆదేశించారు. తాను చేపట్టిన ఈ ఏకాంతవాసంపై విశ్వ శ్రేయస్సు, మానవాళి అభ్యున్నతి ఆధారపడి ఉంటుందని బాబా స్పష్టం చేశారు. అంతేకాదు, 1968 మార్చి 25 నుండి ప్రభుస్తుతి, పశ్చాత్తాప ప్రార్థనలను వ్యక్తిగతంగా గాని, లేదా సామూహికంగా పఠించమని బాబా తన ప్రేమికులను ఆదేశించారు. అలాగే, 1968 మార్చి 16 అర్థరాత్రి నుండి 17 అర్థరాత్రి వరకూ మౌనం పాటించమన్నారు. మార్చి 25 వరకూ తాను పిలిస్తే తప్ప ఎవరూ తన వద్దకు రాకూడదన్నారు.

**కాగా, 1968 జనవరి 31న ఉదయం 11 గంటలకు అహమ్మద్‌గర్ నుండి ఆదీ కె ఇరాని,** ఫ్రెర్రం బాక్స్‌వాలా, సరోష్, విలూ, పాద్రీ, జంగ్లే మాస్టర్, ఛగన్, ధాకే ఫాల్కర్, ప్రేమ్ – గిరిజా ఖిల్నానీ, వారి ఇద్దరు కుమారుల్ని మెహెరాజాద్‌కి పిలిపించారు. అలా వచ్చిన వారితో మాట్లాడుతూ, "ఒక నెలరోజుల పాటు అంటే, ఫిబ్రవరి 25 నుండి మార్చి 25 నడుమ తాను చేపట్టబోయే విశ్వ ఆధ్యాత్మిక కార్యక్రమం మరింత తీవ్రతరమౌతుందని" అన్నారు. ఈ సమయంలో మండలివారు సంపూర్ణ విధేయతతో తన ఆదేశాలను పాటించాలన్నారు. ఈ రోజు నుండి రెండు నెలలపాటు బాబా నామాన్ని వీలైనంత ఎక్కువసార్లు స్మరించమన్నారు. కామపూరిత వాంఛలను సంపూర్ణంగా అదుపులో వుంచ మన్నారు. ఒకవేళ అలాంటి ఆలోచనలు వస్తే బాబా నామాన్ని తలుచుకోమన్నారు. తాను తప్పక సహాయం చేస్తామన్నారు. మీ కుటుంబం, మీ ఆర్థిక పరిస్థితులు ఇత్యాదుల గురించి చింతించ కుండా సంతోషంగా ఉండమన్నారు.

## తొలిసారిగా మెహెరా మాయిని చూశారు

**1968 జనవరి 31న ఉదయం 11 గంటలు.**

**ఈరోజు చాలా ప్రత్యేకమైందన్నారు. మెహెరా మాయిని ఎవరూ ఇంతవరకూ చూడలేదు.** పురుష మండలి కూడా ఆమెని చూడలేదు. ఐతే ఈ రోజున మీరందరూ తొలిసారిగా మెహెరాను చూస్తారని అన్నారు. ఆమెకు మీరు 'జైబాబా' చెప్పండి. మీకు ఆమె 'జైబాబా' చెప్తుందన్నారు. ఆమెకు భగవత్సాక్షాత్కారం లభించలేదు (షీ ఈజ్ నాట్ గాడ్ రియలైజ్డ్). ఆమెకు ఆధ్యాత్మిక అనుభవమూ ఏమీ లేదు. ఐతే, ఆమె "నా రాధ" అని బాబా అన్నారు. "రాధా కృష్ణులు", సీతా రాములు" అన్నారు కానీ కృష్ణ రాధ, రామ సీత అనలేదు కదా అని చమత్కరించారు. ఏమైనా ఈ విషయమై మరో సందర్భంలో వివరంగా చెప్తాను అన్నారు. మెహెరా నూటికి నూరు శాతం నన్ను ప్రేమించవల్సిన రీతిలో ప్రేమిస్తోంది. ఆమె ప్రేమ స్వచ్ఛమైనది. ఇంతకాలం ఆమె నాతో ఉన్నది. ఆమెకు ఎలాంటి కామపూరిత ఆలోచనలు, కోరికలు లేవు. అలాగే, బాబాకు కూడా అన్నారు. నన్ను ప్రేమించడమే ఆమె జీవితలక్ష్యం అన్నారు.

**ఆ తర్వాత, బాబా మండలి హాలు నుండి బాబా గదికి వెళ్ళి, అక్కడ వరండాలో వున్న** కుర్చీలో కూర్చున్నారు. మెహెరా బాబా ప్రక్కన వచ్చి నిల్చుంది. మండలివారిని, నగర్ నుంచి వచ్చిన ప్రేమికులను అక్కడకు పిలిచారు. వారందరూ తొలిసారిగా మెహెరాని బాబా ప్రక్కన చూసి, అవతారుని ఎడల ఆమెకు గల స్వచ్ఛమైన ప్రేమను చూసి ఆశ్చర్య పోయారు. అందరూ ఆమెకు 'జైబాబా' చెప్పారు. ఆమె కూడా శిరస్సు వంచి "జైబాబా" అని అభివాదం చేసింది. అహమ్మద్‌నగర్ నుండి వచ్చిన ప్రేమికులు కొద్దిసేపు మండలి సమక్షంలో గడిపి ఆ పిదప వెనుతిరిగారు.

## జీవిత సర్క్యులర్ నంబర్ 68 1968 మార్చి 4

## ఏకాంతవాసం పొడిగింపు

**1968 ఫిబ్రవరి 21న ఆదీకి బాబా తన సందేశాన్ని డిక్టేట్ చేశారు. దాన్ని జీవిత సర్క్యులర్** నంబర్ 68 పేరిట మార్చి 4న బాబా ప్రేమికులందరికీ విడుదల చేశారు. ఇంతకీ ఆ సర్క్యులర్‌లో ఏమున్నదంటే, బాబావారి ఏకాంతవాసం ఇంతక్రితం 1968 మార్చి 25న ముగుస్తుందని ప్రకటించారు. కానీ, తన విశ్వ కార్యక్రమాన్ని మరో రెండు నెలలు అంటే 1968 మే 21 వరకూ పొడిగిస్తున్నట్లు ఈ సర్క్యులర్‌లో పేర్కొన్నారు. ఏకాంత వాసంలో బాబా అనుభవించే బాధ గురించి మీకు లేశమాత్రం కూడా తెలియదన్నారు బాబా. ఐతే, దీని ఫలితాన్ని యావత్తు విశ్వం అనుభవిస్తుందని బాబా అన్నారు.

1968 మే 21 తర్వాత, అంటే బాబావారి ఏకాంతవాసం ముగిసిన తర్వాత, "గతంలో ఎన్నడూ జరగని గొప్ప సంఘటన సంభవిస్తుందని" బాబా ప్రకటించారు.

**మే 21 నాటికి తాను చేపట్టిన విశ్వ ఆధ్యాత్మిక కార్యక్రమం పూర్తవుతుంది, కావున ఆపై** తాను ఏకాంతవాసం చేపట్టవల్సిన అవసరంలేదన్నారు. తన పనిలో సహకరించేలా బాబా ప్రేమికులందరూ 1968 మే 21 వరకూ వ్యక్తిగతంగా గాని, సామూహికంగా ప్రతిరోజూ ప్రభుస్తుతి, పశ్చాత్తాప ప్రార్థనలను పఠించమని బాబా ఆదేశించారు. అలాగే మే 18 అర్ధరాత్రి నుండి 19 అర్ధరాత్రి వరకూ మౌనం పాటించమన్నారు. ఆ రోజున ప్రార్థనలు మౌనంగానే పఠించమన్నారు. 1968 ఏప్రిల్ – జూన్ నెలలలో తాను పూణే లోని గురుప్రసాద్‌లో ఉంటున్నానన్నారు. ఐతే, ఆ సమయంలో బాబా దర్శనార్థం ఎవరూ అక్కడకు రాకూదని ఆదేశించారు.

## గొప్ప సంఘటన సంభవిస్తుంది

**1968 ఏప్రిల్ 1న తన మండలితో కలిసి బాబావారు గురుప్రసాద్‌కు బయల్దేరారు. గురు** ప్రసాద్‌లో ఒక రోజున బాబా తన మండలితో మాట్లాడుతూ, 1968 మే 21 తర్వాత "ఒక గొప్ప సంఘటన" జరుగుతుంది. అలాంటి సంఘటన తిరిగి కొన్ని వేల సంవత్సరాల వరకూ జరగబోదని ప్రకటించారు. ఐతే ఆ సంఘటన గురించి మరింతగా వివరించ లేదు.

## లైఫ్ సర్క్యులర్ నంబర్ 69, 1968 మే 15

**ఫిబ్రవరి 25న బాబావారి 74వ జన్మదినోత్సవాన్ని అన్ని ప్రాంతాల్లో ముఖ్యంగా అహమ్మద్** నగర్‌లో ఘనంగా జరుపుకున్నారు. బాబా ఏకాంతవాసంలో ఉండి కూడా తన ప్రేమికులను ఉద్దేశించి మే 10న బాబా ఒక సర్క్యులర్ డిక్టేట్ చేశారు. దాన్ని లైఫ్ సర్క్యులర్ నంబర్ 69గా 1968 మే 15న విడుదల చేశారు.

**బాబా దర్శనం కోసం తన ప్రేమికులందరూ ఎదురు చూస్తున్నారని, త్వరలో ఆ తేదీని** ప్రకటిస్తానని బాబా ఆ సర్క్యులర్‌లో పేర్కొన్నారు. తానిచ్చే దర్శనం తేదీని ప్రకటించే వరకూ తన ప్రేమికులందరూ ప్రేమతో, విధేయతతో వేచి వుండమని ఆ సర్క్యులర్ ద్వారా తెలియజేశారు. 1968 జూలై 9 వరకూ తన ప్రేమికులందరూ ప్రభుస్తుతి, పశ్చాత్తాప ప్రార్థనలు ప్రతినిత్యం పఠించడం కొనసాగించమని ఆదేశించారు.

**43వ మౌన వార్షికోత్సవం సందర్భంగా 1968 జూలై 9 అర్ధరాత్రి నుండి 10 అర్ధరాత్రి** వరకూ మౌనం పాటించమన్నారు. బాబా ఆరోగ్యం హెచ్చుతగ్గులతో ఉంది. ఒక రోజున

బాబా ఉల్లాసంగా, ఆ మర్నాడు ఎంతో నీరసంగా అగుపించేవారు. దీనికంతటికీ కారణం తన విశ్వ కార్యక్రమ ఒత్తిడే అని బాబా వివరించారు. బాబాకు దగ్గరగా ఉండే మండలి అవకాశం చిక్కినప్పుడు, అవతారుని దర్శనం గురించి ప్రస్తావిస్తే, కొద్దిరోజులు వేచి వుండమనండి. వారి నిరీక్షణ వృధాపోదు. నేను పిలిచే వరకూ వేచి వుండమనండి. నా కొంగును గట్టిగా పట్టుకోమని సూచించారు. కాగా, ఎంపిక చేసిన కొంతమందిని 1968 మే 18 అర్ధరాత్రి నుండి 24 గంటలపాటు మౌనం పాటించమని బాబా ఆదేశించారు. ఆ రోజున గురుప్రసాద్‌లో బాబాతో వున్న మండలి వారందరూ మౌనం పాటించారు.

## ఏకాంతవాసం ముగిసింది, కానీ... 1968 మే 21. మంగళవారం.

**ఆ రోజున బాబావారి ఏకాంతవాసం ముగిసిందని ప్రకటించారు. ఐతే, అదే సమయంలో,** తన విశ్వ ఆధ్యాత్మిక కార్యక్రమం మరికొంత మిగిలివున్న దాన్ని పూర్తిచేసేందుకు గాను ఆ మర్నాడు నుండి, అంటే, జూన్ 25 వరకూ తమ ఏకాంతవాసం కొనసాగిస్తున్నా నన్నారు. ఏకాంతవాస సమయంలోని నియమాలన్నీ తిరిగి అమలులో ఉంటాయని ప్రకటించారు.

**విరామ సమయంలో ఒకరోజున తన ప్రేమికులకు ఇవ్వబోయే దర్శనం గురించి ప్రస్తావిస్తూ,** ఈ దఫా నా దర్శనం చాలా ప్రత్యేకంగా ఉంటుందన్నారు. ఆ దర్శన తేదీలను త్వరలోనే ఖరారు చేస్తామన్నారు. ఇకపై ప్రజాదర్శన కార్యక్రమాలంటూ పెద్ద ఎత్తున ఉండవన్నారు. నేను దర్శనమంటూ ఇవ్వడం ప్రారంభిస్తే, ఇకపై ప్రతిరోజూ నిర్దిష్ట సమయాల్లో బాబా దర్శనం కొనసాగుతుందన్నారు. ఆ రోజులు దగ్గర్లోనే ఉన్నాయని సూచించారు. అది నా మానిఫెస్టేషన్ వంటిది అన్నారు.

## 1968 జూలై 30న ఏకాంతవాసం ముగిసింది

**గురుప్రసాద్ నుండి మెహెరాజాద్‌కు 1968 జూలై 1న** తిరుగు ప్రయాణమయ్యారు. ఈ కారణంగా జూన్ 28 నుండి జూలై 4 వరకూ ఏకాంతవాసాన్ని తాత్కాలికంగా రద్దు చేశారు. ముందుగా, జూలై 12 వరకూ గురుప్రసాద్‌లో ఉండాలని భావించినా, జూలై 1న గురుప్రసాద్ నుండి బయల్దేరి మెహెరాజాద్‌కు వచ్చేశారు. ఆ పిదప, బాబా మెహెరాజాద్‌ని వదిలి ఎక్కడికి వెళ్ళలేదు. తిరిగి మెహెరాజాద్‌లో 1968 జూలై 5 నుండి బాబా ఏకాంతవాసాన్ని కొనసాగించారు. ఈ సమయంలో బాబా తన కార్యక్రమం పూర్తయ్యాక మండలి హాలులో ప్రార్థనలకు హాజరయ్యేవారు. 1968 జూలై 10న అవతారుని 43వ మౌన వార్షికోత్సవం జరుపుకున్నారు. ఆ రోజున బాబా తన ప్రేమికులకు “చివరి హెచ్చరిక” (లాస్ట్ వార్నింగ్) ప్రకటించారు.

1968 జూలై 30 నుండి బాబావారి ఏకాంతవాసం ముగిసిందని ప్రకటించారు. ఆ రోజు నుండి బాబా ప్రార్థనల కోసం మండలి హాల్లోకి రావడం కూడా మానివేశారు. తన పని నూరు శాతం పూర్తయ్యిందని ఆ రోజు సాయంత్రం ప్రకటించారు. దీని ఫలితం కూడా నూరు శాతం ఉంటుంది. 1968 సెప్టెంబరు నెలాఖరు నుండి దీని ఫలితాలు వెల్లడౌతాయన్నారు. 1968 సెప్టెంబర్ 30న బాబా అన్నారు కదా, నేను విత్తనాలు నాటాను. దీని ఫలాలు 1969 జనవరి 10న తినొచ్చు అన్నారు.

## బాబా దర్శనం కోసం ఎదురుచూపులు

**బాబావారి ఏకాంతవాసం ముగిసింది. ఐతే, బాబా దర్శనం కోసం ప్రేమికులు ఎదురు** చూస్తున్నారు. ప్రపంచం నలుమూలల నుండి ప్రతిరోజూ బాబా దర్శనం ఎప్పుడెప్పుడా అంటూ ప్రతిరోజూ ఉత్తరాలు, కేబుల్సు మెహెరాజాద్‌కి వస్తున్నాయి. ఈ విషయమై బాబా ఏమన్నారంటే, "నా ప్రేమికులందరూ నా దర్శనం కోసం ఎదురు చూస్తున్నారు. అది నాకు తెలుసు. నేను కూడా వాళ్ళు నన్ను చూడాలని ఎదురు చూస్తున్నాను. ఐతే తగిన సమయం ఇంకా రాలేదు. ఇంకా కొద్దిరోజులు వేచి వుండాల్సిందే అన్నారు.

**ఒకరోజున భావూ నైట్ డ్యూటీలో వుండగా ఆ రోజు వచ్చిన ఉత్తరాల గురించి వాకబు** చేశారు బాబా ఎప్పటిలా. అలా వచ్చిన ఉత్తరాలలో "బాబా దర్శనం ఎప్పుడు ఇస్తారన్న విషయం తప్పించి, మరో అంశమేదీ లేదు, అని చెప్పాడు భావూ. **మరి నీవేమో, ఆ ఊసే** ఎత్తవు" అన్నాడు నిష్ఠూరంగా".

**బాబా నవ్వుతూ.. 'ఊరూరా తిరుగుతూ, ప్రజలకు దర్శనాలు ఇవ్వడం, నా పాదాలకు** దణ్ణాలు పెట్టించుకోవడం నా పని కాదు. పెద్దఎత్తున సందేశాలు ఇవ్వడం, తండోప తండాలుగా ప్రజల్ని ఆకర్షించడానికి మహత్యాలు చేయడం కూడా నా పని కాదు. నేను అందుకోసం రాలేదు. నేను యావన్మంది మానవాళి కోసం వచ్చాను. నేను మేల్కొల్పడానికి వచ్చాను. ఈ అవతారకాలంలో ప్రజలకు నేనిచ్చినంత నా దర్శన అవకాశం, గత అవతారాలలో ఎన్నడూ జరగలేదు. ఐనప్పటికీ ఇంకా నేనోదో తక్కువ చేశానని నీవు ఫిర్యాదు చేస్తున్నావ్. నా దర్శనం చాలా ప్రత్యేకమైనది అని బాబా అన్నారు.

**నేనెంత శ్రమ, బాధ అనుభవిస్తున్నానో నీకేమైనా ఇసుమంత ఆలోచన వుందా? అని** భావూని ప్రశ్నించారు. విల్లుని ఎంత ఎక్కువగా లాగితే, బాణం అంత వేగంగా ముందుకు దూసుకు పోతుంది. ఆ మాదిరిగా ఏకాంతవాసం అనే నా విల్లుని దూరంగా గట్టిగా ఎక్కు పెడుతున్నాను. ప్రేమ అనే బాణాన్ని నేను వదిలినప్పుడు అది నేరుగా నా ప్రేమికుల హృదయాలను గాయపరిచి, వారికి నిరంతరం నా దర్శనం లభించేలా చేస్తుంది. ఆ గాయాల బాధవల్ల వారికి నిరంతరం నా దర్శన భాగ్యం లభిస్తుంది.

ప్రపంచ మానవాళికి దర్శనం ఇచ్చేందుకే నేను ఏకాంతవాసంలో పనిచేస్తున్నాను. నన్నెరిగిన వారికి, నన్ను ప్రేమించే వారికి నా దర్శనం అంటే ఏమిటో త్వరలో తెలుస్తుందని బాబా అన్నారు. 1968 అక్టోబరు 9 నుండి ఎంపిక చేసిన కొంతమంది ప్రేమికుల్ని మెహెరాజాద్‌లో కలవడానికి బాబా అంగీకరించారు. అలాగే, రాబోయే రోజుల్లో పూణే గురు ప్రసాద్‌లో బాబావారి దర్శన కార్యక్రమ ఏర్పాట్లు గురించి చర్చించేందుకై ఒక సమావేశాన్ని అక్టోబరు 13న మెహెరాజాద్‌లో ఏర్పాటు చేయమన్నారు. ముఖ్యమైన కార్యకర్తలని దేశం నలుమూలల నుంచి మెహెరాజాద్‌కి పిలిపించమని ఆదీని ఆదేశించారు. న్యూయార్క్‌లో వున్న హ్యారీ కెన్‌మోర్‌ని నవంబరు 1 నుండి వారం రోజుల పాటు మెహెరాజాద్‌లో మండలి సభ్యుని హోదాలో రమ్మనమని కేబుల్ పంపమన్నారు. అలాగే అమెరికా, ఆస్ట్రేలియా దేశాలలో వున్న కొంతమంది ప్రేమికులను ఆహ్వానిస్తూ కెబుల్స్ పంపించారు.

## దర్శన ఏర్పాట్లపై మెహెరాజాద్‌లో సమావేశం

**1968 అక్టోబర్ 13న మెహెరాబాద్, అహమ్మద్‌నగర్, పూణే, ముంబాయి, నవసారి,** హమీర్‌పూర్, ఢిల్లీలతో పాటు ఆంధ్రా ప్రాంతం నుండి పలువురు ప్రేమికులు బాబావారి పిలుపు మేరకు మెహెరాజాద్‌కు విచ్చేశారు. తెలుగువారి తరఫున శ్రీ టి. కుటుంబ శాస్త్రి, స్వామి సత్యప్రకాశ్ ఉదాశీన్‌లకు మాత్రం ఈ సమావేశంలో పాల్గొనే అవకాశం చిక్కింది. సమావేశానికి హాజరైనవారు వ్యక్తిగత ఇంటర్వ్యూలు కోరవద్దని సమావేశానికి ముందుగానే ఏరుచ్ హెచ్చరించాడు. సమయం తక్కువగా ఉందని పేర్కొన్నాడు ఏరుచ్.

**ఈ సమావేశం ఉదయం 8.30కి ప్రారంభమైంది. ఉ. 10.30 కల్లా మీటింగు పూర్తి కావాలన్నారు బాబా.** 'ఈ సమావేశానికి సంబంధించిన సమాచారాన్ని ఏరుచ్ ఇంగ్లీషులో చదువుతాడు. ఆ విషయాలను మీరు నోట్ చేసుకుని మీ ప్రాంతంలోని ప్రేమికులందరికీ తెలియజేయమన్నారు బాబా. ఈ సమావేశంలో ముందుగా, గత 18 నెలలుగా బాబా చేపట్టిన ఏకాంతవాసం గురించి తెలియజేశారు. "నా ఏకాంతవాసం ముగిసినా కూడా, మీకు నా దర్శనం ఇవ్వడం లేదన్నది మీ ఫిర్యాదు. ఐతే, ఈ విషయమై నేను చెప్పేదేమంటే, గత 18 నెలలుగా ఏకాంతవాసంలో నేనెంతో శ్రమపడ్డాను. ప్రతిరోజూ కొన్ని గంటల పాటు నా గదిలో కూర్చునేవాడిని. చుట్టుప్రక్కల ఎక్కడా శబ్దం రాకుండా నా మండలి ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నారు. నేను అన్ని చైతన్య భూమికల్లో పనిచేస్తూ, స్థూల భూమికతో కూడా సంబంధం ఉంచుకునే వాడిని. ఈ లింక్ కోసం నా కుడి తొడపై పిడికిలి బిగించి గట్టిగా కొట్టుకునేవాడిని. అదెలా చేసేవాడినో అంటూ, ఈ సమావేశానికి హాజరైన వారి ఎదుట బాబా తన తొడపై గట్టిగా కొట్టుకుని చూపించారు. ఏకాంతవాసం వల్ల భౌతికంగా

నేనెంతగానో అలసిపోయేవాడినన్నారు. ఆపై దర్శన కార్యక్రమ వివరాల విషయాన్ని కొనసాగిస్తూ, బాబా ఇలా అన్నారు. ఈ దర్శన కార్యక్రమం గురుప్రసాద్, పూణేలో 1969 ఏప్రిల్ 10 నుండి జూన్ 10 వరకూ రెండు నెలలపాటు ఉంటుంది. ఈ దర్శన కార్యక్రమం కేవలం నా ప్రేమికులకు మాత్రమే. సాధారణ ప్రజలందరి కోసం మాత్రం కాదు. ప్రతిరోజూ ఉదయం రెండు గంటలు, తిరిగి మధ్యాహ్నం రెండు గంటలు. ఒక్కొక్క సమయంలో రమారమిన 500 మంది చొప్పున రోజుకి వెయ్యిమందికి దర్శన ఏర్పాట్లు వుంటాయి. నేను ఎవరినీ ప్రత్యేకంగా కలవను, అలాగే, ఎవరికీ ప్రత్యేక వ్యక్తిగత ఇంటర్వ్యూలు ఉండవు. ఇది ప్రతి ఒక్కరూ గమనించాలి.

## జీవిత సర్క్యులర్ నంబర్ 70. 1968 నవంబరు 1

**పశ్చిమ దేశాల నుండి వచ్చిన వారికి ఉదయంపూట రెండు గంటలు, తూర్పు దేశీయులకు** మధ్యాహ్నం రెండు గంటలు దర్శనం ఇస్తాను. ఇలా రెండు నెలల వ్యవధిలో దర్శన కార్యక్రమానికి ఏర్పాట్లు జరిగాయి. దర్శన ఏర్పాట్లుకు సంబంధించి, నా కార్యకర్తలు, ప్రేమికులదే పూర్తిబాధ్యత. 1962, 1965 సమావేశాలకు పెద్దఎత్తున చలువ పందిళ్ళు ఏర్పాటు చేశారు. ఇందుకోసం పూణే బాబా కేంద్రంవారు పలువురి నుండి విరాళాలు సేకరించారు. ఈ దఫా గురు ప్రసాద్‌లో నేనిచ్చే దర్శనానికి అలాంటి ఏర్పాట్లు ఏమీ ఉండవు. విరాళాలతో పనిలేదు. ఈ మేరకు రూపొందించిన సర్క్యులర్ ముసాయిదా ప్రతిని ఏరుచ్‌ని బిగ్గరగా చదివి సమావేశానికి వచ్చిన వారందరికీ వినిపించమన్నారు. ఆ పిదప, ఈ ముసాయిదా ప్రతిని జీవిత సర్క్యులర్ నంబర్ 70గా 1968 నవంబరు 1న విడుదల చేశారు. సర్క్యులర్‌లోని వివరాలు వెల్లడిస్తూ ఏరుచ్ ఇలా చెప్పారు.

**1). అమెరికా, ఆస్ట్రేలియా, యూరోపు దేశాల నుంచి వచ్చిన ప్రేమికులు పూణేలో వారం రోజులు** మాత్రమే ఉండాలి. ఆ వారం రోజుల్లో నాలుగుసార్లు మాత్రమే బాబావారి దర్శనానికి అనుమతి ఉంటుంది.

2). **పాకిస్తాన్, ఇరాన్, ఆఫ్రికా దేశీయులు పూణేలో నాలుగు రోజులకు మించి ఉండరాదు.** ఆ నాలుగు రోజుల్లో రెండు దఫాలు బాబాను దర్శించుకునే అనుమతి ఉంది.

**3). భారతీయులు పలు ప్రాంతాల నుండి వచ్చే వారు పూణేలో బస మూడు రోజుల వరకూ** వుండవచ్చు. కానీ, వారు కేవలం ఒక్కసారి మాత్రమే బాబా దర్శనానికి అనుమితిస్తారని ప్రకటించారు.

**4). పూణే, ఆ చుట్టుప్రక్కల వుండే వారు రెండు నెలల దర్శన కార్యక్రమంలో ఏ రోజైనా ఒక్కరోజు** మాత్రమే అనుమతించబడతారని పేర్కొన్నారు. దర్శన కార్యక్రమం గురుప్రసాద్

లోని మెయిన్ హాలులో ఉంటుంది. ఇక్కడ వున్న స్థల పరిమితులవల్ల విచ్చేసే ప్రేమికులను బృందాలుగా చేసి ఒక్కొక్క బృందానికి నిర్ణీత తేదీ – టైం ప్రత్యేకంగా కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఆయా ప్రేమికులకు కేటాయించిన తేదీ, సమయంలో దర్శనం చేసుకోవడం వీలుకాని పక్షంలో ఇక వారికి ఆ అవకాశం చేజారినట్లేనని పేర్కొన్నారు. నా మౌన విరమణ, అవతార ప్రకటీకరణ తర్వాత, ఈ మాదిరి దర్శన కార్యక్రమాల అవసరం ఏమాత్రం ఉండదు. ఎందుకంటే అప్పుడు అందరూ నా గురించి తెలుసు కుంటారు. మనస్సులోనే అనుభూతి చెందుతారు. అప్పుడు నేనొక ఊరి నుండి మరో ఊరికి ప్రయాణించాల్సిన అవసరం కూడా వుండదు. “నా గత అవతారాలలో నా దేహత్యాగం తర్వాతనే నన్ను పూజించారు. ఈ అవతారకాలంలో నేను భౌతికంగా మీ నడుమ వుండగానే అవతారునిగా నన్ను ఆరాధిస్తున్నారన్నారు. చివరిగా, అప్పటికి టైం ఎంతైందని అడిగారు బాబా. ఉ.10.40 అని జవాబిచ్చారు. ‘నేను చెప్తూనే ఉన్నాను. సమయం ఆసన్నమైంది. టైం వేగంగా సమీపిస్తోంది. సమయం సమీపించింది. ఈ రోజు చెప్తున్నాను – సమయం వచ్చింది. ఇది గుర్తుంచుకోండి అన్నారు.

## ఏరుచ్ ప్రయత్నం

సమావేశం తర్వాత బాబా వారిచ్చిన అంశాలతో రూపొందించిన ఈ సర్క్యులర్‌ని విడుదల చేయడానికి ఏరుచ్ ఇష్టపడలేదు. 1969 ఏప్రిల్ 10 నుండి తలపెట్టిన దర్శన కార్యక్రమాన్ని కొంతకాలం వాయిదా వేయ్యాలని బాబాని పలుమార్లు వేడుకున్నాడు. రెండు నెలలు పాటు దర్శనం ఇవ్వడానికి బాబా శరీర ఆరోగ్యం సహకరించక పోవచ్చున్నది ఏరుచ్ అభిప్రాయం. ఐతే, బాబా అంగీకరించలేదు. ‘నేను నా ప్రేమికులకు దర్శనం ఇస్తాను. వారిక్కడకు రావాలి. మీరు సర్క్యులర్ పంపండి. అని గట్టిగా ఏరుచ్‌ని ఆదేశించారు. అవతారుడికి విధేయుడైన ఏరుచ్ మారుమాట్లాడలేదు. ప్రతిరోజూ దర్శనమిచ్చేలా ఏర్పాటు చేస్తే బాగుంటుంది కదా అని ఏరుచ్ అంటే, ‘ఆ సమయం కూడా వస్తుంది. ఇప్పుడు కాదు. దర్శన కార్యక్రమం ముగించుకుని మనం (1969 జూన్ 10 తర్వాత) పూణే నుండి తిరిగి మెహెరాజాద్‌కి వచ్చాక అన్నారు. నీవన్నట్లే ఆపై ప్రతిరోజూ నిర్ణీత వేళలో నా దర్శనం ఉంటుంది. పూణే నుండి తిరిగి వచ్చాకనే ఏమైనా’ అని స్పష్టం చేశారు బాబా.

## ఆఖరి జీవిత సర్క్యులర్ 1969 జనవరి 7న

**1969 జనవరి 7న బాబా మరో సర్క్యులర్‌ని ఆదీకి డిక్టేట్ చేశారు. జీవిత సర్క్యులర్ నంబర్** 71 గా 1969 జనవరి 15న ఆ సర్క్యులర్‌ని విడుదల చేశారు. బాబావారిచ్చిన ఆఖరి

సర్క్యులర్ ఇది. **"గత మూడేళ్ళుగా బాబా చేపట్టిన విశ్వ ఆధ్యాత్మిక కార్యక్రమం వల్ల ఆయన ఆరోగ్యం** బాగా దెబ్బతిన్నదని బాబా ప్రేమికులందరూ తెలుసుకోవాలి. ఐనప్పటికీ, దేశ విదేశాల్లో ఉన్న ప్రేమికులందరూ వచ్చే వేసవిలో బాబా దర్శనార్థం వచ్చి ఆయన ప్రేమని అందుకోవాలని అన్నారు. ఇందుకు తగిన సమయం, వేదికగా పూణేలోని గురుప్రసాద్, 24 బండ్ గార్డెన్‌ను నిర్ణయించడమైంది. ఇది అవతారుడు తన మౌన ప్రకటనకు ముందు, మౌనంగా ఇస్తున్న ఆఖరి దర్శనం అని ఆ సర్క్యులర్‌లో పేర్కొన్నారు. బాబావారి మౌన విరమణకు ముందు ఇస్తున్న దర్శనమిదని అన్నారు.

## బాబా దేహత్యాగం

**ఇదిఇలా వుండగా 1969 జనవరి 31న బాబా భౌతిక దేహత్యాగం చేశారు. ఎందరో** బాబా ప్రేమికులు హుటాహుటిన దేశ విదేశాల నుండి మెహెరాబాద్‌కి చేరుకుని, బాబాని దర్శించుకున్నారు. అసాధారణంగా, ఎవరి ఆలోచనలకు అందని రీతిలో జనవరి 31 నుండి ఫిబ్రవరి 07 వరకూ ఏడు రోజులపాటు మెహెరాబాద్‌లో 1927వ దశకంలోనే నిర్మించుకున్న భావి సమాధిలో బాబావారి భౌతిక దేహాన్ని ఉంచారు. ఆనాడు అవతారుడు పడుకుని దర్శనమిస్తున్నట్లుగా ఉంది. "నేను పడుకుని దర్శనమిస్తే బాగుండదా? అన్న బాబావారి మాటలకు సరైన అర్థం, మండలి వారికి ఆనాడు తెలిసి వచ్చింది. ఆ ఏడు రోజుల్లో మెహెరుడి వదనం ఎంతో ప్రశాంతంగా ఉంది. ఆయన ముఖవర్చస్సు పచ్చని పసిడి కాంతు లీనుతూ ఉందని, బాబావారి ఆఖరి భౌతిక దర్శనం చేసుకున్న ప్రేమికులు తమ జ్ఞాపకాలుగా చెప్తారు. జొరాస్ట్రియన్ క్యాలెండర్ ప్రకారం బాబాని సమాధి చేసిన ఫిబ్రవరి 7వ తేదీ బాబావారి జన్మదినోత్సవం అయ్యింది. ఆ మాదిరిగా, తాను జనన మరణాలకు అతీతుడనని బాబా చెప్పకనే చెప్పారు.

## ప్రేమికుల సందేహాలు

❖ ఐతే, **1969 జనవరి 31 – ఫిబ్రవరి 7 నడుమ మెహెరాబాద్‌లో బాబావారిని సమాధిలో** దర్శించుకున్న వారందరూ తిరిగి ఏప్రిల్ 10 – జూన్ 10 నడుమ వారికి కేటాయించిన తేదీలలో బాబా దర్శనం కోసం పూణే గురుప్రసాద్‌కి తప్పక హాజరు కావాలా? అని కొంతమంది ప్రేమికులు ఆలోచనల్లో పడ్డారు.

❖ **ఏప్రిల్ 10 నుండి పూణేలో బాబా దర్శన కార్యక్రమం ఏర్పాటుచేసి, తగిన తేది, టైం** నిశ్చయించి, మాకు బాబా అప్పాయింట్‌మెంట్ బాబా ఇచ్చారు కాబట్టి, జనవరి 31న బాబా దేహత్యాగం చేశారంటే తమకు నమ్మశక్యం కాదని, మెహెరాబాద్‌కి వెళ్ళని తెలుగు పెద్దలు కూడా కొందరున్నారు.

❖ **అలాగే, ఫిబ్రవరిలో మెహెరాబాద్‌లో బాబా సమాధిలో దర్శించుకున్నా, జీవిత** సర్క్యులర్స్‌లోని బాబా ఆదేశాలను అనుసరించి వారికి కేటాయించిన సమయానికి పూణే బాబా దర్శనార్థం వెళ్ళాల్సిందేనన్న వారూ ఉన్నారు.

❖ కొంతమంది తటస్థులు ఈ మీమాంశతో డోలాయమానంలో కొట్టుమిట్టాడుతూ, ఇలాంటి ప్రశ్నలకి సరైన జవాబివ్వ గల ఏరుచ్, ఆదీలకు లేఖలు రాశారు. మరి కొంతమంది మెహెరాబాద్‌లో వున్న సమయంలోనే ఏరుచ్ సరసన చేరి తమ మనస్సులోని సందేహాల్ని ఆయన ఎదుట ఉంచారు.

**న్యూయార్క్ నుంచి వచ్చిన డాక్టర్ హ్యారీ కెన్‌మోర్‌కి కూడా ఇదే సందేహం వచ్చిందని** ఆయన రచనల ద్వారా తెలుస్తుంది. ఇలా ఒకరా, ఇద్దరా? ఇలాంటి ప్రశ్నలతో ఆనాడు వందలాది మంది ప్రేమికులు తెలియని మానసిక బాధ అనుభవించారని పలు రచనల ద్వారా తెలుస్తుంది.

❖ **ఇలాంటి** వారందరి సంశయాల పరంపరతో విసిగిన ఏరుచ్ మహాశయుడు ఒక్కటే జవాబిచ్చాడు. "ఇది బాబా తన ప్రేమికులకిచ్చిన ఆహ్వానం. జీవిత సర్క్యులర్ నంబర్ 70 మరియు 71 లలో బాబా చాలా స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ఇక ఆపై మీ నిర్ణయం వ్యక్తిగతం అని ఏరుచ్ సూటిగా జవాబిచ్చాడు. ఇదంతా అవతారుని చమత్కారం! బాబావారి మాటలు ఒక పట్టాన అర్థంకావు సుమీ!!

# మెహెరుడు - గొప్ప చమత్కారి

**ఫ్రాన్సిస్‌తో - బాబా సంభాషణ చదవండి!!**

**బాబా** – "నేను పడుకుని దర్శనమిస్తే బాగుండదా?

**ఫ్రాన్సిస్** – చాలా దివ్యంగా ఉంటుంది బాబా.

**బాబా** – ఫ్రాన్సిస్ మాటలు విన్నావా? ఆ మాటలు వినపడ్డాయా? అన్నట్లు ఏరుచ్ కేసి చూశారు.

**బాబా** – మరి కళ్ళు మూసుకుని దర్శనమిస్తే నా ప్రేమికులు ఏమంటారో?

**ఫ్రాన్సిస్** – బాబా! నీవెలా దర్శనమిచ్చినా నీ ప్రేమికులు సంతోషిస్తారు.

**బాబా** – ఏరుచ్‌కేసి చూస్తూ, 'విన్నావటయ్యా!! ఫ్రాన్సిస్ మాటలు. వినపడ్డాయా? అన్నారు. బాబా ఇంకా ఇలా అన్నారు.. 'నా ప్రేమికులకు దర్శనం ఎలా ఇవ్వాలన్నది నా ఇష్ట ప్రకారం జరుగుతుంది. దర్శన కార్యక్రమం ఏర్పాటు మండలివారు చేపట్టాలని" ఆదేశించారు. బాబావారి ఈ మాటల్ని గుర్తుచేసుకుని, బాబా ఆదేశంగా 1969 ఏప్రిల్ నుండి రెండు నెలలు బాబా దర్శన కార్యక్రమం ముందుగా నిర్ణయించినట్లు గురుప్రసాద్‌లో నిర్వహించారు.

# ది ఎమ్టీ ఛైర్

## గురుప్రసాద్ వద్ద బాబా దర్శనం

మండలి వారికి కూడా గురుప్రసాద్ దర్శన కార్యక్రమ ఏర్పాటు గురించి ఇతమిద్ధంగా ఏం చేయాలో ముందుగా పాలుపోలేదు. ఐతే, అంతక్రితం బాబా ఒక సందర్భంలో తన మండలితో మాట్లాడుతూ, మార్చి నెలలో మీరందరూ పూణేకు బయల్దేరండని **(ఇన్ మార్చి యూ మార్చ్ టు పూణే)** నర్మగర్భంగా అన్నారు. బాబావారి మాటల్ని, ఆయన ఆదేశాలుగా స్వీకరించి 1969 ఏప్రిల్ –జూన్ నెలలో గురుప్రసాద్‌లో దర్శన కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు. గురుప్రసాద్‌లో అవతారుడు ఆసీనుడై వుండే సోఫాలో ఉంచిన బాబా చిత్రపటానికి ప్రేమికులు ప్రణమిల్లారు. ఆనాడు బాబా ప్రేమికుల అనుభవం ఒక్కొక్కరిదీ ఒక్కోరీతిన ఉంది. ఆ అనుభవాల జ్ఞాపకాల దొంతరలను ఒక పాశ్చాత్య ప్రేమికుడు 'ది ఎమ్టీ ఛైర్' పేరిట సంకలం చేసి, ఇటీవలనే పాఠకులకు అందుబాటులోకి తెచ్చారు. బాబా ప్రేమికులు వీలున్నవారు ఆ గ్రంథాన్ని తప్పక చదవగలరు.

### నా దివ్యలీల దర్శించాలంటే

## ఆంధ్రా, హమీర్‌పూర్‌లకు వెళ్ళాల్సిందే!

**1968 నవంబరులో హమీర్‌పూర్‌లో ప్రతి ఏడాది జరిగే విశ్వ మేళాకు తన ప్రతినిధులుగా** సరోష్ ఇరాని, ఛగన్, ధాకేఫాల్కర్ దంపతుల్ని బాబా పంపారు. అక్కడ్నుంచి తిరిగి వచ్చిన ధాకే దంపతుల్ని మెహెరాజాద్‌కి డిసెంబరు 8న పిలిపించారు. హమీర్‌పూర్‌లోని మెహెరుని మేళా అద్భుతంగా వుందని, హమీర్‌పూర్ ప్రేమికుల ప్రేమని మాటల్లో వర్ణించలేమని ధాకే గారి భార్య శ్రీమతి సంజీవని చెప్తుంటే బాబా అన్నారు కదా, **"ఎవరైనా నా దివ్యలీలను దర్శించాలంటే – ఆంధ్రా లేదా హమీర్‌పూర్‌లకు వెళ్ళాల్సిందే" అన్నారు బాబా క్రీగంటతో.**

## సమయం అసన్నమైంది

**1968 డిసెంబరు 20 నాటికి బాబావారికి రెండుసార్లు బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ జరిగింది.** ఆపై తాను చెబితే తప్పించి వైద్యుల్ని పిలిపించవద్దని మండలి వారిని గట్టిగా హెచ్చరించారు. ఈ పరిస్థితుల్లో పూణేలో దర్శన కార్యక్రమం వాయిదా వేయాలని మండలిలో ఎవరైనా అడిగితే, "దిగులు పడకండి. త్వరలో ఈ బాధలన్నీ తొలగిపోతాయి. ఈ బాధలు తిరిగి రావు సరికదా, సమయం అసన్నమైంది అని తరచు అనేవారు. ఆనాటి అవతారుని మాటలు మండలి వారికే అవగతం కాలేదు. జైబాబా.

57వ అమరతిథి సందర్భంగా..

# తెలుగు పెద్దల జ్ఞాపకాలు

**1968 జూలై 30 నుండి బాబావారి ఏకాంతవాసం ముగిసిందని ప్రకటించారు.** ఆ రోజు నుండి బాబా ప్రార్థనల కోసం మండలి హాల్లోకి రావడం కూడా మానివేశారు. తన పని నూరు శాతం పూర్తయ్యిందని ఆ రోజు సాయంత్రం ప్రకటించారు. కాగా, 1968 అక్టోబరు 9 నుండి ఎంపిక చేసిన కొంతమంది ప్రేమికుల్ని మెహెరాజాద్‌లో కలవడానికి బాబా అంగీకరించారు. వీరితో మాట్లాడుతూ అవతారుడు భౌతిక దేహ త్యాగానికి సంబంధించి ఎన్నో సూచనలు చేశారు. ఈ మాటల జ్ఞాపకాలు బాబా ప్రేమికుల హృదయాలలో చెరగని ముద్రవేశాయి. బాబాతో సమావేశమైన మన తెలుగు పెద్దల గురించి క్లుప్తంగా తెలుసుకుందాం!

## నన్ను చూడాలంటే చాలాకాలం పడుతుంది

1968 అక్టోబరు 11న అకస్మాత్తుగా కృష్ణనాయర్ అహమ్మద్‌నగర్‌కి వచ్చాడు. ఆదీ కె ఇరానీని కలిసి బాబా దర్శనం చేసుకుంటానని మెహెరాజాద్‌కి వెళ్ళాడు. బాబా దర్శనం ఎవరికీ ఇవ్వడం లేదని ఆదీ ముందుగానే హెచ్చరించినా, తన ప్రయత్నంగా మెహెరాజాద్‌కి చేరుకున్నాడు. కృష్ణనాయర్ చాలాకాలం బాబా దగ్గర నైట్ వాచ్‌మన్‌గా పనిచేశాడు. కృష్ణ నాయర్‌ని చూస్తూనే ఎందుకు వచ్చావ్? అని బాబా అడిగారు. నిన్ను చూడాలని వచ్చానని చెప్పాడు. నిన్ను చూడాలనిపించినప్పుడు నేను ఎప్పుడైనా రావచ్చని నాకు అనుమతిచ్చావు కదా,  అని బాబాతో అన్నాడు నాయర్. అలాగా? రెండు నిముషాల తర్వాత, చూశావుగా. ఇక బయల్దేరు అన్నారు బాబా. మళ్ళీ తిరిగి ఎప్పుడొస్తావ్ అని అడిగారు. నీవు ఎప్పుడు పిలిస్తే అప్పుడు వస్తాను బాబా అన్నాడు వినమ్రంగా.  ఇకపై నన్ను చూడాలంటే చాలాకాలం పడుతుందన్నారు బాబా! బాబావారి మాటల అర్థం ఆ తర్వాత ఎన్నడో అర్థమయ్యిందతనికి.

## తాడిమేటి భాస్కర రాజా

1968 నవంబరు 8న బాబావారి కార్యదర్శి ఆదీ కె ఇరాని, ఆయన సహాయకుడు తాడిమేటి భాస్కర రాజాను, వామన్ అనే ప్రేమికుడ్ని మెహెరాజాద్‌కి పిలిపించారు. వారితో ట్రస్టు కార్యకలాపాల గురించి క్లుప్తంగా మాట్లాడారు. ఆ తర్వాత బాబా అన్నారు కదా, “తన అవతార ప్రకటీకరణ త్వరలో జరుగనుంది. బాబా పని పట్ల అప్రమతత్తతో, వుండండి” అని ఆదీ, భాస్కర్‌లను బాబా హెచ్చరించారు. ట్రస్టు ఆఫీసుని కనిపెట్టుకుని వుండండి. ఏ క్షణంలోనైనా ఏమైనా జరగవచ్చని వామన్‌ని హెచ్చరించారు బాబా.

## శ్రీ కోడూరి ప్రసాద్

నవంబరు 29న శ్రీ కోడూరి ప్రసాద్ తన కుటుంబ సభ్యులతో కలిసి మెహెరాజాద్ బాబావారి దర్శనార్థం వెళ్ళారు. శ్రీ కోడూరి కృష్ణారావు గారు మరణించిన తొలినాళ్ళవి. శ్రీమతి కోడూరి తీవ్ర దుఖంలో వుంది. బాబా ఆమెను ప్రేమగా ఓదార్చారు. బాబా వారితో మాట్లాడుతూ "శ్రీ కోడూరి కృష్ణారావ్ ఎంతో అదృష్టవంతుడు! ఆయన నా కోసం మెహెర్‌స్థాన్ నిర్మించాడు. ఆయన రూపం మెహెర్‌స్థాన్ వాకిట శాశ్వతంగా నిలిచి వుంటుంది. నా దర్శనం కోసం మెహెర్‌స్థాన్‌కి వచ్చేవారందరూ ముందుగా శ్రీ కోడూరిని చూస్తారు. ఆయన అమరుడు అని అన్నారు బాబా. శ్రీ కోడూరి ప్రసాద్ గారి కుటుంబ సభ్యులు బాబా సమక్షంలో సుమారు 30 నిముషాలకు పైగా గడిపారు. ధన్యులు.

## 75వ జన్మదిన సందేశం

1968 డిసెంబరు 11న బాబా తన 75వ జన్మదిన సందేశాన్ని డిక్టేట్ చేశారు. ఐతే, ఆ సందేశాన్ని ఆ మరుసటి సంవత్సరం జనవరి మాసం ముగిసే వరకూ ప్రింటు చేయవద్దు. అప్పటి వరకూ ఆ సందేశాన్ని తన ప్రేమికులెవరికీ పంపిణీ చేయొద్దని ఆదేశించారు.

## శ్రీ చింతా త్రయం, విజయవాడ

1969 జనవరి 1వ తేదీన శ్రీ చింతా సర్వారావు, శ్రీ మాజేటి రామ్మోహనరావు, శ్రీ మాణిక్యాలరావు బాబావారి కార్యదర్శి ఆదీ కె ఇరానీతో కలిసి మెహెరాజాద్‌కి వెళ్ళారు. ఆ రోజు ఉదయం 9 గంటలకు బాబా మండలి హాల్లోకి వచ్చారు. ఈ ముగ్గురూ విజయవాడలో బాబా కార్యక్రమాలను చక్కగా నిర్వహిస్తున్నారని బాబా అభినందించారు. ఆ పిదప బాబా మాట్లాడుతూ, "సమయం ఆసన్నమైంది. మీ ముగ్గురిని నేను కలుస్తున్నందుకు మీరెంతో అదృష్టవంతులు" అని అన్నారు. మాణిక్యాలరావు గారిని కుశలం అడిగారు. ఆ మాదిరిగా, వీరు బాబా సమక్షంలో సుమారు 30 నిముషాలకు పైగా గడిపిన ధన్యులు.

**ఇంకా ఎందరో ప్రేమికులు బాబా దర్శనం కోరుతుంటే, "మీరందరూ పూణేకి విచ్చేయండి. అప్పుడు నేను ఏకాంతవాసంలో వుండను" అని వారికి బాబా ఒక స్పష్టమైన సందేశం పంపారు.**

**ప్రతి నెలా 26 తేదీలోగా పత్రికను హైదరాబాద్‌లో పోస్టు చేస్తున్నాం. మీ చిరునామాలో మార్పులు వుంటే తక్షణం తెలియజేసి సహకరించవల్సింది. వాట్సప్ గ్రూప్‌లో సభ్యులుగా చేరవల్సింది. ప్రతి నెలా 15వ తేదీ లోగా వాట్సప్‌లో పత్రికను పోస్టు చేస్తున్నాం.**





# నివాళి

మా తల్లి గారు శ్రీమతి సుశీలాకృష్ణ 1999 జనవరి 4న, అలాగే ఆమెకు తమ్ముడు, మా మేనమామ మెహెర్‌బాబా పత్రిక వ్యవస్థాపకులు, శ్రీ దశిక ప్రసాదరావు (2004 జనవరి 24) బాబాలో ఐక్యమయ్యారు. వారిని 2026 జనవరి సంచిక ద్వారా స్మరించుకుంటున్నాం.

మా తల్లి– సుశీలా కృష్ణ స్వీయ రచనలో వెలువడిన చక్కని పాట "నిన్ను మరచి ఉండ లేనయ్యా" అని అవతారుడిని స్మరిస్తూ ఆమె మనసారా ఆలాపించే కీర్తనను, ఆమెను స్మరించుకుంటూ ప్రచురిస్తున్నాం. **దయచేసి పరిశీలించగలరు.**

***– ఎడిటర్***

**భూలే బిసరే గీత్**

## "నిన్ను మరచి ఉండ లేనయ్యా"

నిన్ను మరచి ఉండ లేనయా,
పింపలవాసా, నిన్ను మరచి ఉండలేనయా,
నిన్ను మరచి ఉండలేను, కన్న తండ్రివగుటచేసి,
ఎన్న బోకు చేసిన నేరములను,
షిరీను కుమార మెహెరు బాబా ॥నిన్ను॥

సర్వమునకు కర్త నీవె,
సర్వమునకు భోక్త నీవె,
సర్వమునకు ఆర్త నీవు,
పరమ పురుష మెహెరు బాబా... ॥ నిన్ను॥

పూణా వాస మెహెరు బాబ,
నీవె నీడ మాకు బాబా,
కావుమయ్యా శరణు, శరణు,
దేవ, దేవ, మెహెరు బాబా... ॥ నిన్ను॥



# మెహెరీశం

**అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర**

**ఆంగ్ల మూలం: – భావూ కల్చురీ**

**లార్డ్ మెహెర్, 1925 నుండి**

***తెలుగు సేత: మల్లాది రామారావ్, మెహెరాబాద్***

(గత సంచిక తరువాయి)

**బాబావారితో సహపంక్తి భోజనం ఎంతో అదృష్టము వుంటే కాని దొరకదు. పెద్ద ఆదీ** పెట్టి పుట్టాడు. అందుకనే మెహెరునికి శిష్యుడిగా, కార్యదర్శిగా రాణించాడు. ఇదిగో ఈవాళ ప్రభువుతో కూర్చుని భోజనం చేశాడు. ఇది మన అందరి అభిప్రాయం. వొక విధంగా ఈర్ష్య కూడా. పెద్ద ఆదీకి మన అభిప్రాయాలు నచ్చవు. సరికదా మన మాటల్ని కొట్టి పారేస్తాడు. ఎందుకు అంటే, బాబావారితో వుండటం సహనానికే పరీక్ష. కత్తిమీద సాము చేయవచ్చేమో కానీ, యుగావతారుడి పంచన వుండటం చాలా కష్టం. పరీక్షలు పెడతాడు అనేకంటే ఏడిపిస్తాడు. ముక్కు, చెవులు పిండేస్తాడు. అంతా నవ్వుతూ, సరదాగా అన్నట్లు చేస్తాడు. ఆదీ డైరీ చదవండి. మీకే తెలుస్తుంది. లుగానో కష్టాల కడలి అంటూ తన డైరీలో ఏమి వ్రాశాడు అంటే.....

**"లుగానో చక్కటి సరస్సుల నగరం. పర్యాటకుల కోసం ఎన్నో హోటళ్ళు కట్టారిక్కడ.** మేము దిగిన హోటల్లో బాబావారికి కేటాయించిన గది ప్రక్కనే నాకు గది యిచ్చారు. మిగతావారికి వేరే గది కేటాయించారు. ప్రభువుకి భోజనం వారి గదికే వచ్చేది. ఆ వేళ నా భోజనం కూడా మెహెరుడి గదికే పంపారు. బహుశా గురువు, శిష్యుడు సహపంక్తి భోజనం చేస్తారనుకొన్నారేమో? ఏది ఏమయితేనేం, మా యిద్దరి భోజనం ఒకేచోట ఆ వేళ. బాబావారు భోజనానికి కూర్చోంటూ, నువ్వు కుర్చో, ఇద్దరం కలిసి భోజనం చేద్దాం అన్నారు. కానీ నన్ను తిననిస్తే కదా! ఈ వేళ నా భరతం పడ్తాడు ప్రభువు అనిపించింది. ఇలా భోజనానికి కూర్చొన్నానో లేదో, ప్రభువు పని పురమాయించే వాడు. ఏమిటా పని అంటే, మంచినీళ్ళు పట్టుకు రమ్మన్నారు, మరియింకేదో కావాలి అనో అనేవారు. నేను బుద్ధిగా లేచి, వెళ్ళి, అడిగిన వస్తువు పట్టుకు వచ్చేవాడిని. ప్రభువు ప్రసన్నుడయ్యేవారు. సరే, ఇలారా, కూర్చో, భోజనం చేయి, అనేవారు. నేను కూడా మహదానందంతో కంచం ముందు కూర్చునేవాడిని నోట్లో ముద్ద పెట్టుకొంటున్నానో లేదో, ప్రభువు కొత్తపని పురమాయించేవారు. 'నా భోజనం అయిపోయింది. కాస్తంత

నా చేతులపై నీళ్ళుపోసి కడుగు, అనేవారు. అలాగే బాబా అంటూ లేచి నిలబడేవాడిని. ప్రభువు చేతులు కడిగేవాడిని. ఇంకేమయినా పని చెబుతారేమోనని, ఎదురుగా నిలబడితే, ప్రభువు ఏమనేవారో తెలుసా? 'అరే! అలా నిలబడి పోయేవేం? వెళ్ళు భోజనం చేయి', అనేవారు. నేను కంచం ముందు మరోసారి కూర్చుంటున్నాను. కంచం నా ముందుకి లాక్కున్నాను. ఇహ తినడమే తరువాయి అనుకొంటూంటే మౌనమూర్తి కొత్తపని చెప్పేవారు. చేతులు కడిగావు కదా. తువ్వాల తీసుకురా అనేవారు. ఈ ఆజ్ఞని నెరవేర్చాక, ఇహ ఇంకో ఆర్డరు వచ్చే అవకాశం లేదనిపించేది. బాబావారు నా మనసులో మాటే అనేవారు, ఇక కూర్చో. భోజనం కానివ్వు అనేవారు. తలవూపే వాడిని. ఇదిగో, ఇప్పుడే కూర్చొంటా భోజనానికి అనేవాడిని.

**ఇంతలో ఏదో గుర్తువచ్చినట్లు బాబావారు సంజ్ఞ చేసేవారు. ఆ సంజ్ఞ తాత్పర్యం, పళ్ళు** కుట్టుకునే పుల్ల తీసుకురా అని. దంతకాష్టం అంటారు పంటి పుల్లని. ఇంగ్లీషులో టూత్ పిక్ అంటారు. టూత్ అంటే పళ్ళు. పళ్ళలో ఇరుక్కు పోయిన మెతుకుల్నీ, ముక్కల్నీ తీసి పారేస్తుంది కదా ఈ పుల్ల. ఈ ఏరి పారేసే ప్రక్రియనే "పిక్" అంటారు ఇంగ్లీషువాళ్ళు. అందుకనే టూత్‌పిక్ అన్నమాట వ్యవహారికంలోకి వచ్చింది. ఈ శబ్ద వ్యుత్పత్తి సంగతి సరేకానీ, పళ్ళ పుల్ల యిచ్చాక, బాబావారు ఏమనేవారో తెలుసా? క్రిందకి వెళ్ళి ఈవాల్టి పేపరు పట్టుకురా, అనేవారు. ఈ ఆదేశం వింటూనే కోపం, దుఖం వచ్చేవి. సమపాళ్ళలో ఎవరైనా ఏ పనైనా, వొక్కటి వొక్కసారే చేయగలరు. బాబావారికి తెలియదా ఈ సంగతి? తెలిసివుండే వేస్తున్నారా ఆర్డరుపై ఆర్డరు. నన్ను భోజనమయినా చేయనివ్వాలి, లేదా ఆ పురమాయింపులేవో ఒక్కసారి చేయాలి. ప్రభువు కోరిక మేరకు అన్ని పనులుచేసి భోజనం చేయగలను కానీ ఇదేమిటి. వో ప్రక్క అలా నిలబడిపోయావేం? కూర్చో, స్థిమితంగా భోజనం చేయి అంటూనే పళ్ళపుల్ల పట్టుకురా, మేడ దిగి వెళ్ళి ఈవాల్టి న్యూస్‌పేపరు పట్టుకురా, అంటుంటే, అనిపించింది. ఈ ఆరళ్ళు భరించేకంటే, లుగానో సరస్సులోకి దూకి చద్దామనిపించింది. నమ్మండి. నమ్మకపోండి. ఈ దేవుడని సేవించే కంటే ఆత్మహత్య మంచిదనిపించింది వొక్క క్షణం."

**ఇదీ పెద్ద ఆదీ గారి స్వగతం. ఇటువంటి స్వగతాలు మెహెరీశంలో తరుచు వినిపిస్తాయి.** ఇదీ వో రకమైన ఆధ్యాత్మిక శిక్షణ. ఆ సంగతి మండలివారికి తెలుసు. నావల్ల కాదయ్యా బాబా నేవెళ్ళిపోతా, అని ఎవరైనా అంటే, ఎక్కడికి పోతావు. కుదురుగా కూర్చో అని బాబావారన్న సందర్భాలు ఎన్నో.

**మెహెరీశుడు స్విట్జర్లాండ్‌లో వున్నారు ప్రస్తుతం. ఇటలీ సరిహద్దులకి దగ్గరగా వున్న లుగానో** పట్టణానికి ఏప్రిల్ 20న వచ్చారు. ఈ వూరు వొక పర్యటక కేంద్రం. ఎండాకాలం కూడా

సూర్యుడు కనబడడు రోజుల తరబడి. దీంతో వాతావరణం ఆహ్లాదకరంగా వుంటుంది. లుగానో చుట్టూ పెద్దపెద్ద కొండలున్నాయి. కొండల మధ్య సరస్సు వూరట నిస్తుంది ఎవరికైనా. బాబావారి లుగానో యాత్రకి సారధి కిట్టీ. అంటే అర్ధమేమిటి మహాశయా అంటారా, అయితే వినండి. ప్రభువుకి ఏలోటూ రాకుండా చూసుకొంటోంది. ఖర్చుకి వెనకాడటం లేదు. డబ్బు కాదు ముఖ్యం అవతారుడికి. ఎటువంటి అసౌకర్యం కలగకూడదు ప్రభువుకి, మండలి వారికీ. చక్కని భోజనం ఏర్పాటు చేసింది. లుగానోలో ప్రభువు ఎక్కడికి వెళ్ళాలన్నా, ప్రయాణం ఏర్పాట్లు నా బాధ్యత అంటోంది కిట్టీ. మీ సుఖమే కోరుకున్నాను ప్రభూ అంటూ సొంత డబ్బు మంచినీళ్ళలా ఖర్చు పెడుతోంది. ప్రభువు శహభాష్ కోసం ఈ తాపత్రయం అంతా. మెహెరుని సంగతి తెలుసుగా పాఠకులకి. తనకి యిష్టమైన వాళ్ళని ముల్లుతో గ్రుచ్చుతూ వుంటాడు. వాళ్ళు దుఃఖం ద్రిగ మింగుకొని తలవొంచి పనిచేస్తుంటే కాసిని మొట్టికాయలు వేస్తాడు రాచి రంపాన పెడ్తాడు. వాళ్ళు బాధ దిగ మింగినంతకాలం సరే. బాధ తట్టుకోలేక చేతులెత్తేసి బాబా అంటూ బావురుమంటే, దగ్గరకు తీసుకొని లాలిస్తాడు. మీరంటే నాకెంతో యిష్టం అంటూ వుబ్బేస్తాడు. ఇదీ ప్రభువు తంతు. పాపం కిట్టీకీ సంగతి తెలీదు. అందుకనే బాబావారి సూటిపోటి మాలటకి బేజారెత్తి పోతోంది.

**ఆ వివరాల జోలికి వెళ్లేముందు మార్గరెట్ క్రాస్కీ గురించి రెండుమాటలు. ఏప్రిల్ 30న** లుగానో వచ్చింది. ఆమె రాకకి మెహెరీశుడు సంతోషించారు. ఆ వేళ, అదే ఏప్రిల్ 30న బాబావారు హుషారుగా వున్నారు. మౌంట్ బ్రే (బ్రే అన్న పేరుతో వున్న కొండ) ఎక్కుదా మన్నారు అందరూ. బాబావారు సరేనన్నారు. లుగానో చుట్టుప్రక్కల కొండలపై విహారయాత్ర కోసం ప్రత్యేక రైళ్లున్నాయి. ఇవి మామూలు రైళ్ళు కావు. కొండ సానువుల్లో మాములు రైళ్ళు పనికిరావు. ఇక్కడి రైళ్ళని ఫ్రీనిక్యులర్ రైళ్ళని అంటారు. ఇవి కూడా కేబుల్ కార్లు అనవచ్చు. హరిద్వార్ వంటిచోట్ల మనకి కనిపించే కేబుల్ కార్లకి భిన్నమైనవి. ఇవి ఒకేసారి రెండు కేబుల్ కార్లు బయలుదేరతాయి. ఒకటి దిగువకి వస్తుంటే, రెండవది పైకి వెడుతుంది. అయితే ఈ రెండు కెబుల్ కార్లు ఒకే స్పీడులో ప్రయాణిస్తాయి. ఇంతేనా అనవచ్చు పాఠకులు. ఏపేరు పెట్టినా చివరికి యివి కేబుల్ కార్లే కదా అన్నా అనవచ్చు. కేబుల్ కార్ల వ్యవస్థకి శ్రీకారం 1820లో జరిగింది. 19వ శతాబ్దం ద్వితీయార్ధంలో వచ్చింది ఫనిక్యులర్ రైల్వే. లాటిన్ భాషలో ఫనిక్ అంటే తాడు. కేబుల్ కార్లకి ఉక్కుతాడు వాడతారు. తాడుని ఇంగ్లీషులో రోప్ అంటారు కాబట్టి, ఈ తాడు మార్గాన్ని రోప్‌వే అన్నపేరు వచ్చింది. ఇంతకీ రోప్‌వే గురించి ఇంతగా చెప్పడానికి కారణం, బాబావారు 'ఫనిక్యులర్' లో బ్రే కొండపైకి వెళ్ళారు అక్కడి ప్రకృతి సోయగాలను చూశాక కాస్తంత వేడి వేడి టీ త్రాగుతే బాగుంటుందన్నారు ఒకరు. రెస్టారెంట్ కన్పించింది.

బాబావారు తమకి టీ వద్దన్నారు నిమ్మరసం కావాలన్నారు. వో రెండు బిస్కట్లకి ఆర్డరు యిమ్మన్నారు. మిగిలినవారు అంటే, కాస్కీ, కిట్టీ, మండలివారు టీ తీసుకున్నారు. రెస్టారెంట్ నుంచి బయటకి వస్తూంటే పీఠభూమి కనిపించింది. మండలి ప్రభృతులు గిల్లీ దండా ఆడారు. మన తెలుగులో ఇది గూటి బిల్లా ఆట. పాఠకులకి తెలుసుగా ఈ గూటి బిల్లనే కర్రబిల్లా అంటారు. పొడవైన కర్ర, అదే దండాతో చిన్న కర్ర ముక్కని (గిల్లీ) గాలిలోకి లేపి కొడతారు. ఇదేగా క్రికెట్‌లో చేసేది. చిన్న కర్ర బిళ్ల బదులు బంతిని కొడతారు అంటే, ఇంగ్లీషు వాడి కంటే ముందుగానే మనం క్రికెట్‌కి రూపకల్పన చేసామనవచ్చు. కాలర్ ఎగరవేయవచ్చు. ఎందుకంటే గిల్లీ దండా ఆట మన దేశం నలుమూలలా ఆడతారు. అన్నిచోట్ల గిల్లీదండా అనరు. ఒక్కోచోట ఒక్కోపేరు. అంతే. ఈ సంగతికేమికానీ, ఆవాళ్టి గిల్లీ-దండా హుషారుగా సాగింది. బాబావారికి బోల్డంత వినోదం దొరికింది. మర్నాడు, మే ఒకటిన వర్షం పడుతోంది. ఫరవాలేదు మనకి అంటూ బాబావారు, శిష్యులు కారు ఎక్కారు. లుగానో చుట్టివచ్చారు. (ఈ నగరంలో కార్లు కొన్ని వీధులకే పరిమితం) సాయంత్రం సినిమాకి వెళ్ళారు. మే ఒకటి ఆదివారం. అందరికీ శెలవు.

**పాపం కిట్టీకి శలవు లేదు, ప్రభువు అవసరాలు చూడటంలో తలమునక అవుతోంది.** మొట్టికాయలు తింటోంది. అందరి ముందూ పరువు తీసేస్తున్నాడు బాబా. ఆవేళ, అదే మేడే నాడు, బాబావారు నలుగురితో మాట్లాడుతుంటే, కిట్టీ అటుగా వెళ్ళింది ఏదో పని బడి. కిట్టీ కళ్ళబడగానే, బాబావారు చురకలు వేశారు. మనస్సు నొప్పించారు.

**ఇంతకీ బాబావారు ఏమన్నారు. కిట్టీ నా చుట్టూ హడవుడిగా తిరుగుతూ, బాబా నీవంటే** నా కమితమైన ప్రేమ అంటోంది. ఏమాటకామాట చెప్పాలి, కిట్టీ కంటే ఎక్కువ జీన్ నన్ను ప్రేమిస్తోంది అన్నారు. ఈమాట వింటూ కిట్టీ హతాశురాలైంది. ఆమెని పట్టించుకో కుండా బాబావారు మరో బాంబు పేల్చారు. నిన్న ఇక్కడ కూర్చున్నాను. కిట్టీ వస్తే అలా కాసేపు వ్యాహ్యాళికి వెడదామనుకొన్నా, కానీ కిట్టీకి యిదేమీ పట్టలేదు సరికదా, తన దారిన తాను వెళ్లిపోయింది అన్నారు కొంచెం నిష్టూరంగా. తల కొట్టేసినట్లయింది కిట్టీకి. దుఖం పొంగివచ్చింది 'అరే! ఎందుకు ఏడుస్తున్నావ్ కిట్టీ! నేనేమన్నాను, ఏదో సరదాకి జోక్ చేశాను అంటూ బాబావారు మాట మార్చారు. ఇక్కడ లుగానోలో సూర్యుడు కనబడటం లేదు అన్నారు. పిలవక పోయినా వస్తాను నేను అంటూ వర్షం పడుతోంది. ఎటూ పోవటానికి లేదు. అబ్బే! ఇలావుంటే కష్టం యిక్కడ వుండటం అన్నారు. కిట్టీ ప్రేమ నన్ను ఇక్కడ కట్టిపడేసింది. లేకపోతే వో గంట కూడా వుండలేను నేను యిక్కడ అన్నారు.

**(సశేషం)**

# చల్లపల్లి

చల్లపల్లి బాబా కేంద్రంలో ప్రతివారం నిర్వహించే సత్సంగ్‌లతో పాటు డిసెంబరు 7న శ్రీ డి.టి ప్రసాద్ గారింట్లో ఏకనామం కార్యక్రమం ఉదయం 5.30 నుండి 7 వరకూ నిర్వహించినట్లు తెలిపారు.

# నరసరావుపేటలో బాబా జన్మదినోత్సవాలు

నరసరావుపేట బాబా కేంద్రంలో అవతారుని 132వ జన్మదినోత్సవ సందర్భంగా 75వ రోజున అంటే 2025 డిసెంబరు 30న ఉదయం 7 నుండి సాయంత్రం 7 వరకూ అవతారుని ఏకనామం శ్రీ బుసిరెడ్డి క్రిష్ణారెడ్డి, శ్రీమతి సుధ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు శ్రీ అచ్యుతరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# మెహెరా - మణిజాల జన్మదినోత్సవాలు

**బాబావారి సోదరి మణీజా ఇరాని జన్మదినోత్సవాన్ని 2024 డిశెంబర్ 15న, ప్రియతమ మెహెరామాయి జన్మదినోత్సవాన్ని డిశెంబర్ 22న మెహెరాబాద్‌లో అలాగే తెలుగునాట పలు బాబా కేంద్రాలలో ఎంతో వేడుకగా జరుపుకున్నారు.**




**కోఠి బాబా కేంద్ర ప్రాంగణంలో ప్రతినెలా 12వ తేదీన గోధూళి వేళ ధుని వెలిగిస్తున్నారు.**

# మెహెరీశం




**అవతారుని జీవిత చరిత్రలో 1925 –1929** నడుమ జరిగిన అనేక ఆసక్తికర సంఘటనల్ని ప్రముఖ జర్నలిస్టు శ్రీ మల్లాది రామారావు **'మెహెరీశం'** తొలి సంచికలో గ్రంథస్తం చేశారు. **ఈ గ్రంథం భావూజీ విరచిత 'లార్డ్ మెహెర్' ఆంగ్ల** గ్రంథానికి కేవలం తెలుగు అనువాదం కాదు. ఈ గ్రంథంలో బాబా తన సందేశాలను నేరుగా పాఠకులతో చెబుతున్నట్లుంది. మూల రచనలోని భావాన్ని, స్ఫూర్తిని, రచయిత తనదైన శైలితో చక్కని అనుసృజన రచన చేశారు. ఇది అవతారుని సమగ్ర జీవిత చరిత్ర. ప్రతిఒక్కరూ తప్పక చదవవల్సిన గ్రంథం. ప్రతి ఇంటా ఉండవల్సిన గ్రంథం. **మొత్తం పుటలు 512. పుస్తకం ఖరీదు రూ. 250/–. పుస్తక ప్రతుల కోసం కేరాఫ్ మెహెర్‌బాబా పత్రిక, మొబైల్ 99595 53218** సంప్రదించగలరు.

## బాబా కేంద్రాలకు ఉచితంగా

హైదరాబాద్‌లోని బాబా ప్రేమికులు ఒకరు మెహెరీశం తొలి సంచిక ప్రతులను నూరు పుస్తకాలను కొనుగోలు చేసి, తెలుగునాట గల వంద బాబా కేంద్రాలకు ఈ గ్రంథాన్ని ఉచితంగా అందజేయవల్సిందిగా కోరారు. వారికి హృదయపూర్వక జైబాబా తెలియజేస్తూ, అవతారుని అమరతిథి సందర్భంగా మెహెరాబాద్‌కి విచ్చేస్తున్న బాబా ప్రేమికులకు 2026 జనవరి 30వ తేదీన ఈ గ్రంథాలను ఆయా బాబా కేంద్రాల కార్య నిర్వాహక సభ్యులకు అందజేయాలని నిర్ణయించడమైంది.

కాగా, ఈ పుస్తక పంపిణీ విషయమై మరింత సమాచారం మెహెర్‌బాబా పత్రిక వాట్సప్ గ్రూప్‌లో 2026 జనవరి 20వ తేదీన పోస్టు చేయగలము.

**మీ సహకారం కోరుతూ.. మెహెరీశం నిత్య పఠనీయం.**

**ఈ ప్రతిని ఆయా కేంద్ర గ్రంథాలయాల్లో భద్రపరచు కోవల్సిందిగా కోరుతున్నాం.**

***



# శ్రీ తాడిమేటి

శ్రీ తాడిమేటి విజయ భాస్కర రాజు, అహమ్మద్‌నగర్ 2025 డిసెంబరు 26న బాబా నామస్మరణతో బాబాలో ఐక్యమయ్యారని ఆయన సోదరులు శ్రీ అక్బర్ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. బాబా ట్రస్టు తొలి చైర్మన్‌గా వ్యవహరించిన శ్రీ కుటుంబశాస్త్రి గారి పెద్ద కుమారుడు శ్రీ భాస్కర్. బాబా ఆదేశాల మేరకు బాబావారి ట్రస్టు కార్యాలయంలో శ్రీ ఆదీ. కె.ఇరానీకి సహాయకునిగా చాలాకాలం పనిచేశారు. మెహెరాబాద్‌లో వీరి అంత్యక్రియలు జరిగాయి.



# శ్రీ ఎల్లంకి

శ్రీ ఎల్లంకి రాజేశం కామారెడ్డి కేంద్ర అధ్యక్షులు 2026 జనవరి 3 ఉదయం 9.30 ప్రాంతంలో బాబాలో ఐక్యమైనట్లు శ్రీ కె. రాంచందర్, రామాయం పేట ఒక ప్రకటనలో తెలిపారు. కామరెడ్డి కేంద్ర భవన నిర్మాణంలో, బాబా కేంద్ర కార్యక్రమాలలో గత ముప్పై సంవత్సరాలుగా శ్రీ ఎల్లంకి ఎనలేని సేవలు అందజేశారని ఆయన అన్నారు. వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేస్తూ బాబా ప్రేమికులు కొన్ని క్షణాలు మౌనం పాటించామన్నారు.



# శ్రీ బసవయ్య

శ్రీ చిడిబోతు బసవయ్య గారు హైదరాబాద్ 2026 జనవరి 3న ఆకస్మికంగా తుదిశ్వాస విడిచారని స్థానిక బాబా ప్రేమికులు ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని 1980వ దశకంలో చేపట్టిన జూబ్లి బాబా కేంద్ర నిర్మాణంలో, కేంద్ర భవన ఆర్కిటెక్చర్ రూపకల్పనలో శ్రీ బసవయ్య కీలకపాత్ర పోషించారని బాబా ప్రేమికులు ఆయన సేవలు గుర్తుచేసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగజేయాలని అవతారుడ్ని ప్రార్థిస్తూ, కొన్ని క్షణాలు మౌనం పాటించారు.

# మెహెరుని తారకమంత్రం

- శ్రీ మల్లాది రామారావ్, మెహెరాబాద్



**ఏ అవతారకాలంలోనూ వెల్లడి కాలేదు**
**వొక సృష్టి రహస్యం.**
గీత భోదించిన కృష్ణుడు కానీ,
స్నేహం, సోదర భావం అలవరుచుకోమన్న
ఏసుక్రీస్తు కానీ చెప్పలేదు ఆ ఉత్కృష్ఠ ఉవాచ.
తొలి అవతారుడైన జొరాస్టరుడు కానీ, వొక్కడే
దేవుడు, కారుణ్య మూర్తి అన్న మహమ్మద్ ప్రవక్త
కానీ ఆ రహస్యపు ముడి విప్పలేదు.
అందరికీ ఆరాధ్యుడైన రాముడు కానీ,
నిర్వాణ మార్గం అర్ధమయ్యేలా చెప్పిన
బుద్దుడు కానీ ప్రస్తావించ లేదు,
ఆ అద్భుత సృషి రహస్యాన్ని. గురునానక్, మహా వీరుడు సంఘ సమైక్యత గురించి
నొక్కి చెప్పారే తప్ప అనాదిగా గోప్యంగా వున్న ఆ సృష్టి రహస్యపు ముడి విప్పలేదు.
ఇంతకీ ఆ రహస్యం ఏమిటి అంటారా?

**ఈ ప్రశ్నకి జవాబిచ్చే ముందు మెహెరీశుడు ఆ చిక్కుముడి విప్పారనాలి.**
తరతరాలుగా మనం వింటున్నది గీతాకారుడు చెప్పిన సంభవామి యుగే యుగే.
దివి నుంచి భువికి దిగి వస్తాడు భగవంతుడు మానవ కళ్యాణం కోసమన్న అభిప్రాయం
మీదీ మాదీ మన అందరిదీ. ఇది నిజం కాదు అని మెహెరీశుడు స్పష్టం చేశారు
వో రోజున ఎనిమిది దశాబ్దాల క్రిందట. ఈ మాటకి ప్రత్యక్ష సాక్షి కృష్ణన్ నాయర్.
కృష్ణగా నలుగురుకీ చేదోడు వాదోడుగా వున్న మండలి వాడు.
ఇంతకీ బాబావారేమి శెలవిచ్చారు! పరాత్పర పరబ్రహ్మ స్థితి - భగవంతుడుది.
దివి నుంచి దిగి వచ్చేది భగవంతుని ప్రతిబింబం, అదే భగవంతుని రూపం అన్నారు.
కృష్ణ నోరు వెళ్ళబుచ్చాడు. ప్రభువు కేసి అలా చూస్తూ నిలబడిపోయాడు.
అవి చలి రోజులు. అక్టోబరు నెల 1942వ సంవత్సరం.
మెహెరుడు ఏకాంతవాసం చేస్తుంటే బాబా గది దగ్గర కాపలా వున్నాడు కృష్ణ.
నీ సందేహం నాకర్ధమైంది అన్నట్లు చిరునవ్వు నవ్వారు మెహెరుడు.
గోడ దగ్గరకి తీసుకువెళ్ళారు.

కొత్తగా సున్నం వేశారేమో గోడ తెల్లతెల్లగా మెరుస్తోంది.
**బాబా** – "చూడు గోడ కేసి".
**కృష్ణ** – చూస్తున్నా ప్రభూ, నాకేమీ కనబడటం లేదు ఆ గోడపైన.
**బాబా** – మళ్ళీ చూడు.
మెహెరుడు నిలబడ్డారు కృష్ణ ప్రక్కన. అంతే మెహెరుని రూపం గోడపై మెరిసింది కాసేపు.
**బాబా** – ఇప్పుడు చెప్పు? ఎంతమంది బాబాలున్నారు ఇక్కడ.

**కృష్ణ** – ఇద్దరనుకో బాబా కానీ....

**ప్రతి అవతారకాలంలోనూ యింతే అంటూ, బాబావారన్నారు కదా –**

**నువ్వు చూస్తున్న** గోడ కదలదు మెదలదు. భగవంతుడు అంతే. పంచ సద్గురువుల పిలుపుపై భగవంతుడు స్వయంగా రాడు. తమ ప్రతిరూపాన్ని పంపుతాడు. అవతారకాలం పరిసమాప్తి కాగానే ఆ ప్రతిరూపం భగవంతుడిలో కలిసి పోతుంది అని మెహెరీశుడు సాధికారంగా శెలవిచ్చారు.
**గత అవతారులు ఏ వొక్క ప్రాంతానికో పరిమితమయ్యారు. ఈ అవతార కాలంలో** భగవంతుడు అందరి వాడు. ఈ మాటనీ మెహెరీశుడే శెలవిచ్చారానాడు. నేను ఏవొక్కరి వాడినీ కాదు. అందరి వాడిని నేను.
**నేను ఉపదేశిస్తున్న తారకమంత్రం – నన్ను ప్రేమించండి. ప్రార్థన, ధ్యానం కాదోయి ప్రేమ మార్గాన పదవోయి అన్నారు. ప్రేమించండి నన్ను. తరించండి అని ఉద్భోదించారు.**

***లార్డ్ మెహెర్, ఆన్‌లైన్ ఎడిషన్, పేజి 2299 – 2300 ఆధారంగా**

## ఇప్పిలిపేట బాబా కేంద్ర 20వ వార్షికోత్సవం

ఇప్పిలిపేట బాబా కేంద్ర 20వ వార్షికోత్సవం సందర్భంగా 2026 జనవరి 4న ప్రేమిక సహవాస్ ఘనంగా జరుపుకున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమాన్ని శ్రీ కొల్లి రామారావు నిర్వహించారు. శ్రీ రంగ ప్రసాద్ శ్రీకాకుళం, శ్రీ ఐవి సన్యాసిరాజు విశాఖపట్నం, శ్రీ పెద్ది మహేశ్వరరావు చీపురుపల్లి, శ్రీ క్రిష్ణం నాయుడు పాలకొండ, శ్రీమతి ఉదయ్ కుమారి పార్వతీపురం, తదితరులు బాబా సందేశాలపై ప్రసంగించారు. ఉత్తరాంధ్రలో వున్న సుమారు 25 బాబా కేంద్రాల నుండి ప్రేమికులు పెద్దసంఖ్యలో హాజరయ్యారని తెలిపారు. శ్రీ దినేష్ కుమార్ శ్రీకాకుళం ఆలాపించిన భజన గీతాలు ఆహుతుల్ని అలరించాయి.

# విశాఖలో మహిళా ప్రేమిక సహవాస్

**(శ్రీమతి పావని)**




**సింధియా మెహెర్‌బాబా కేంద్రంలో 2025 డిసెంబరు 29న మహిళా ప్రేమిక సహవాస్** వైభవంగా అవతారుని నామస్మరణతో నిర్వహించారు. పూర్వ శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాలో గల బాబా కేంద్రాల నుండి మహిళా ప్రేమికులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. మహిళంతా కలిసి ఒక చక్కని మరుపురాని బాబా ప్రేమిక సహవాస్‌ని నిర్వహించారు. ముందుగా ఉ. 8 గంటలకు శ్రీమతి జి. సౌభాగ్యవతమ్మ అవతారుని సప్తవర్ణపతాకాన్ని అవిష్కరించారు. శ్రీమతి మెహెర్ బాను, కాకినాడ నుండి విచ్చేసిన బాలికలు బాబా భజన గీతాలను ఆలాపించారు. శ్రీమతి తాడేపల్లి శ్యామల, మచిలీపట్నం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తూర్పు – పశ్చిమ దేశాలలో బాబావారి ప్రేమ– సేవలో తరించిన వారిని, ముఖ్యంగా ఎందరో మహిళలను ఈ సందర్భంగా ఆమె గుర్తుచేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో ముందుగా “మెహెర్‌బాబా దైవత్వం” శీర్షికతో నర్సీపట్నం బాబా కేంద్ర చిన్నారి ప్రేమికులు మెహెర్‌వాన్ రిషిక్, మెహెర్‌మాయి రోహాణా చక్కని నాటికను ప్రదర్శించారు. ఆ తర్వాత “మెహెర్ చరితం” సంగీత రూపకాన్ని చిరంజీవులు రుక్మిణి, తమన్నలు ప్రదర్శించారు. ఆ తర్వాత ఏకపాత్రాభినయం “పరివర్తన” శ్రీమతి సంజూషా చేసారు. ఆ తర్వాత “దైవీ ప్రేమ” లఘు నాటికను శ్రీమతి పావని, శ్రీమతి గీత, శ్రీమతి రాధ, ఆయా పాత్రలలో లీనమై ప్రదర్శించారు. శ్రీకాకుళం కేంద్ర మహిళలు “మెహెర్ దర్శనం” పేరిట ఇతివృత్తంతో చక్కని నాటకాన్ని ప్రదర్శించారు. చివరాఖరుగా మహిళలంతా మెహెర్ నామస్మరణ హృద్యంగా చేశారు. ప్రేమిక సహవాస్ సందేశాత్మకంగా, ఆద్యంతం ఆనందదాయకంగా ముగిసింది. శ్రీమతి పావని, శ్రీమతి జలజ కార్యక్రమాన్ని తమదైన శైలిలో నిర్వహించారు. విశాఖ కేంద్ర మహిళా విభాగం తరపున శ్రీమతి ఎమ్.సుగుణ, శ్రీమతి ఈ. గీత, శ్రీమతి పి. మెహెర్ వాణి, శ్రీమతి సుజాత తదితరులు కార్యక్రమ నిర్వహణలో చురుకుగా పాల్గొన్నారు.

# మెహెర్‌బాబా పత్రిక నిర్వహణ కోసం అందిన విరాళాలు
## 2025 ఫిబ్రవరి నుండి 2026 జనవరి వరకు

| | | |
|---|---|---|
| | **2025 ఫిబ్రవరి మాసంలో** | |
| 1. | శ్రీ శాంతారాం, రాజమండ్రి – | రూ. 1000/- |
| 2. | పేరు ప్రచురించవద్దన్నారు – | రూ. 7000/- |
| 3. | డాక్టర్ అలేఖ్య, శ్రీమతి కుసుమా రామమూర్తి, వారాసిగూడ – | రూ. 1000/- |
| 4. | శ్రీ డి. వెంకట్రావ్, విజయనగరం | రూ. 500/- |
| 5. | డాక్టర్ వై.విజయసారధి, తాడేపల్లిగూడెం | రూ. 1000/- |
| 6. | శ్రీమతి వైదేహి, థానే, ముంబాయి | రూ. 1000/- |
| 7. | శ్రీమతి ఉషారాణి సుబుద్ధి, రూర్కేలా, ఒడిస్సా | రూ. 1000/- |
| 8. | శ్రీ సింహాచలం, ఏలూరు | రూ. 1000/- |
| 9. | శ్రీమతి సునీత, బెంగళూరు, ఫిబ్రవరి నుండి ఆగస్టు, అక్టోబర్ నుండి డిసెంబరు వరకూ ప్రతి నెలా రూ. 1000/- చొప్పున | రూ. 10,000/- |
| 10. | శ్రీ పి. నిరంజన్‌బాబు, హైదరాబాద్, | రూ. 500/- |
| 11. | శ్రీ ఆర్. గణపతిరావ్, హైదరాబాద్ | రూ. 500/- |
| 12. | శ్రీ ఆర్ఎన్‌వి కోటేశ్వరరావు హైదరాబాద్, | రూ. 500/- |
| 13. | శ్రీ ఆర్ సత్య మెహెర్ | రూ. 500/- |
| | **2025 మార్చి మాసంలో** | |
| 14. | శ్రీ యం. దత్తాత్రేయరావు, నల్లకుంట, హైదరాబాద్ | రూ. 3,002/- |
| 16. | శ్రీమతి డి. శాంత, విశాఖపట్నం | రూ. 1000/- |
| 17. | శ్రీ గోరు సుందరరావు, విశాఖపట్నం | రూ. 3,000/- |
| 18. | శ్రీ గోరు సుందరరావు, విశాఖపట్నం | రూ. 3,000/- |
| 19. | శ్రీమతి అంధవరపు పార్వతి, మోహనరావు, చీపురుపల్లి, విజయనగరం జిల్లా | రూ.1000/- |
| 20. | శ్రీమతి పావని విశాఖ | రూ.1000/- |
| | **2025 జూలై మాసంలో** | |
| 21. | శ్రీమతి ఎ.ఆర్. ధనలక్ష్మి, బెంగళూరు | రూ. 25,000/- |
| 22. | శ్రీ హరనాధ్ బాబు, మెహెరాబాద్ | రూ. 2,000/- |
| 23. | శ్రీ జి.కృష్ణం నాయుడు | రూ. 500/- |
| | **2025 ఆగస్టు మాసంలో** | |
| 24. | శ్రీ జె. మెహెర్ అభిరాం, కేరాఫ్ శ్రీమతి కుసుమా రామమూర్తి, సికింద్రాబాద్ | రూ. 1,000/- |

| | | |
|---|---|---|
| 25. | శ్రీ పి. బలరామయ్య, అనంతపురం | రూ. 1,000/- |
| 26. | శ్రీమతి పావని, విశాఖపట్నం | రూ. 1,000/- |
| 27. | మెహెరాబాద్ ప్రేమికులు - పేరు ప్రింట్‌లో వద్దని చెప్పారు - | రూ. 1000/- |
| | **2025 సెప్టెంబరు మాసంలో** | |
| 28. | శ్రీ గోరు పాపారావు - గంగమ్మ గార్ల జ్ఞాపకార్థం<br>శ్రీ గోరు మోహన్ కేరాఫ్ జి.సుందరరావు, విశాఖపట్నం | రూ. 2000/- |
| | **2025 అక్టోబరు మాసంలో** | |
| 29. | శ్రీ తోట మల్లయ్య, ప్రధాన కార్యదర్శి, వెంకట్రావ్‌పేట | రూ. 500/- |
| 30. | శ్రీ రామక్రిష్ణ మెహెర్, రాజమండ్రి | రూ. 2,000/- |
| | **2025 నవంబరు నెలలో** | |
| 31. | శ్రీ అంబటి రాంకుమార్, హిందూపురం | రూ. 1,000/- |
| 32. | శ్రీ మాదిరాజు సీతారామస్వామి, హైదరాబాద్ | రూ 2,500/- |
| | **2025 డిసెంబరు - 2026 జనవరి నెలలలో** | |
| 33. | శ్రీ కన్నె సత్యనారాయణ, విశాఖపట్నం | రూ. 1,000/- |
| 34. | శ్రీమతి మంజూష వాషింగ్‌టన్, అమెరికా | $ 115 డాలర్లు |
| 35. | శ్రీమతి గోటేటి బాల సరస్వతీదేవి, విజయవాడ | రూ. 2,000/- |
| 36. | శ్రీమతి పావని, విశాఖపట్నం | రూ. 1,000/- |

# రాజాం 39వ వార్షికోత్సవం

రాజాం కేంద్ర 39వ వార్షికోత్సవం 2025 డిసెంబరు 14న ఉదయం 7 నుండి మధ్యాహ్నం వరకూ వైభవంగా జరుపుకున్నట్లు శ్రీ రమణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా పురవీధుల గుండా బాబా నామస్మరణతో నగర సంకీర్తన నిర్వహించామన్నారు. కాగా శ్రీ బరాటం నాగభూషణరావు సప్తవర్ణ పతాకాన్ని అవిష్కరించారు. బాబా ప్రేమికులు శ్రీ కె.వెంకట్రావ్, శ్రీ డి. వెంకటరావులు బాబావారి సందేశాలపై ప్రసంగించారు. శ్రీ రమేష్, డి. శ్రీనివాస్ కార్యక్రమాన్ని ఆద్యంతం కడు రమ్యంగా నిర్వహించారు.

# కరీంనగర్, సాయినగర్ కేంద్ర 39వ వార్షికోత్సవం

కరీంనగర్, సాయినగర్ కేంద్ర 39వ వార్షికోత్సవం 2025 డిసెంబరు 25న వైభవంగా నిర్వహించినట్లు శ్రీ లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. బాబా ప్రేమికులు శ్రీ హన్సపాల్, శ్రీమతి ఇందిర మెహెరాబాద్ ఈ కేంద్రాన్ని 1986లో నెలకొల్పినట్లు అప్పటి నుండి స్థానిక కేంద్రంలో ప్రతివారం సత్సంగ్‌లతో పాటు ప్రేమిక సహవాస్‌లు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు.

# జమా ఖర్చులు

**2023 జనవరి నుండి డిసెంబరు వరకూ**

| జమలు | రూ. పై | ఖర్చులు | రూ. పై |
|---|---|---|---|
| 1.వార్షిక సభ్యత్వం | 12,270.00 | ప్రింటింగ్‌చార్జి | 1,08,000.00 |
| 2. డొనేషన్లు | 72,552.00 | డిటిపి చార్జి | 10,000.00 |
| యుయస్ డాలర్లు | | **అడ్రస్ స్టిక్కర్లు** | 4,140.00 |
| 115 | -------- | పోస్టలు స్టాంపులు | 1,500.00 |
| | 84,822.00 | **ట్రాన్‌పోర్ట్, పోస్టలు యూజర్ చార్జీలు,** | **19,351.00** |
| **లోటు బడ్జెట్** | 59,969.00 | | |
| | --------- | | |
| | **1,44,791.00** | **మొత్తం ఖర్చు** | **1,44,791.00** |

## జమలు: అత్యల్పం

వార్షిక సభ్యత్వం రూపేణా 2025 జనవరి నుండి డిసెంబరు దాకా 73 మంది రూ.150/- చొప్పున అందులో కొందరు పాత బకాయిలతో మొత్తం రూ.12,270/- చెల్లించారు. కాగా, మాసపత్రిక ప్రచురణ ఖర్చుల నిమిత్తం మొత్తం రూ.72,552/- మరియు 115 అమెరికన్ డాలర్లు విరాళాల రూపంలో అందినాయి. అమెరికన్ డాలర్లును ఇండియన్ కరెన్సీలోనికి ఇంకనూ మార్చలేదు. డొనేషన్లు ఇచ్చిన వారి వివరములు పేజి 31లో ప్రత్యేకంగా ప్రచురించడమైనది. ఆ మాదిరిగా నగదు మొత్తం రూ.84,822/- జమ కాబడినవి.

## జీవిత సభ్యులు

2025 జనవరి నుండి డిసెంబరు వరకూ జీవిత సభ్యత్వం రూపేణా కొందరు రూ 2,000/చొప్పున, అదనపు జీవిత సభ్యత్వం చొప్పున కొందరు రూ. 1000/- చొప్పున మొత్తం 55 మంది చెల్లించారు. కాగా, జీవిత సభ్యత్వం రూపేణా వసూలైన నగదు మొత్తం రూ. 61,152/- బ్యాంకు ఖాతాకు జమచేయడమైంది. జీవిత సభ్యులు చెల్లించిన మొత్తాన్ని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, **(ఐ.ఓ.బి)** సైనిక్‌పురి బ్రాంచ్, సికింద్రాబాద్‌లో ఫ్లెక్సీ-ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం అకౌంట్ నెం. **SB-SLVRI ACCOUNT NUMBER : 29152** జమచేస్తున్నాం. జీవిత సభ్యత్వం చెల్లించిన వారి వివరాలన్నీ ఎప్పటి కప్పుడు ప్రతినెలా మెహెర్‌బాబా సంచికలో ప్రచురిస్తున్నాం. పత్రిక వార్షిక సభ్యత్వంపై వచ్చే నగదును ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, **(ఐ.ఓ.బి)** సైనిక్‌పురి బ్రాంచి, సేవింగ్స్ అక్కౌంటు నంబరు **SB ACCOUNT NUMBER : 27973** లో జమచేస్తున్నాం.

## ఏడాదికైన మొత్తం ఖర్చు

కాగా, ఈ ఏడాది మొత్తం ఖర్చు 1,44,791/-. ఆదాయం రూ. 84,822/-. అనగా, ఆదాయ వ్యయాలలో లోటు మొత్తం రూ 59,969/-గా గమనించగలరు. జీవిత సభ్యత్వం చెల్లింపులపై పోస్టలు ఫిక్స్‌డ్ డిపాజిట్‌లపై వస్తున్న వార్షిక వడ్డీని పత్రికా నిర్వహణలోని లోటు బడ్జెట్‌కు వినియోగిస్తున్నాం. పోస్టు మరియు బ్యాంకు డిపాజిట్‌లపై వస్తున్న వార్షిక వడ్డీ వివరాలు ప్రక్క పేజీలో సందర్శించగలరు.

## ప్రింటింగ్ చార్జీలు

ముద్రణ ఖర్చులకు గాను ప్రతి వెయ్యి కాపీలకు రూ 9000/- చొప్పున, ప్రతి అదనపు వంద కాపీలకు రూ. 900/- చొప్పున చెల్లిస్తున్నాం. ఈ ఏడాది 2025 జనవరి నుండి డిసెంబరు వరకూ ప్రతి నెలా వెయ్యి ప్రతులను మాత్రమే ప్రింట్ చేయించడమైంది. కాగా. ప్రింటింగ్ చార్జీలకు రూ. 1,08,000/- చెల్లించడమైంది. పత్రికా నిర్వహణలో సింహభాగం ప్రింటింగ్ చార్జీలు కోసం ఖర్చు జరుగుతోంది.

## ప్రింట్ ఆర్డర్

2024 సంవత్సరం వరకూ రమారమిన ప్రతినెలా 1200 పుస్తకాలను ప్రచురించేవాళ్ళం. ఐతే, వార్షిక సభ్యత్వం చెల్లించనివారి సంఖ్య ప్రతి ఏడాది ఎక్కువవుతోంది. వీరికి పంపుతున్న పుస్తకాలు సక్రమంగా అందుతున్నాయో లేదోనన్న సంశయం కూడా తోడయ్యింది. మరోచెంపన ప్రింటింగ్ చార్జీలు రెట్టింపవుతున్న దృష్ట్యా, ఖర్చును అదుపు చేసేందుకై సభ్యత్వ బకాయిలు రెండు మూడేళ్ళకు పైగా వున్న సుమారు 200 మంది అడ్రస్సులకు 2025 జనవరి సంచిక నుండి తాత్కాలికంగా నిలిపివేయడమైంది. ఇది విచారకరం.

## 0.25 పైసలు నుండి రెండు రూపాయలకు పోస్టల్ స్టాంపులు పెంపు

చాలారోజుల క్రితమే పాఠకులకు తెలియజేసినట్లు 2026 జనవరి పత్రిక నుండి ప్రతి సంచికకు పోస్టలు స్టాంపు రూ. 2/-చొప్పున అంటించాలని పోస్టలుశాఖ ఆదేశించింది. ఈ రూలు అన్ని మాస పత్రికలకు ఇకపై వర్తిస్తుందని వారు తెలియజేశారు. గత రెండున్నర దశాబ్దాలుగా ప్రతి సంచికకు 0.25 పైసలు మాత్రమే పోస్టలు స్టాంపు ఉంటే, నేడు ఆ పోస్టలు ధర ఎన్నో రెట్లు పెరిగింది. గతంలో పుస్తకం రాలేదని ఎవరైనా ఫోన్ చేస్తే, పావలా స్టాంపు అంటించి తిరిగి పోస్టు చేస్తుండేవాళ్ళం. **నేడు ఆ పరిస్థితి మారిందని పాఠకులు గమనించాలి.** మాస పత్రిక ప్రచురణ ఆర్థికంగా ఖర్చుతో కూడినదే కాదు, ఎంతో శ్రమ కూడా తోడుగా వుంటుందని గమనించగలరు. పత్రికలను ప్రోత్సహించండి. కొత్తవారిని సభ్యులుగా చేర్పించండి. బాబా నామవ్యాప్తికి దోహదపడవల్సింది.

**జీవిత సభ్యత్వం చెల్లింపులపై బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్లు, పోస్టాఫీసు ఖాతాలపై వస్తున్న వార్షిక వడ్డీల వివరాలు 12.1.2026 వరకూ ఇలా వున్నాయి.**

| | | | |
|---|---|---|---|
| 01 | తిరుమలగిరి పోస్టాఫీసు,<br>ఐదు సంవత్సరాల టైం డిపాజిట్<br>రూ. 8,00,000/-<br>అక్కౌంటు నంబరు 20011134894,<br>27.4.2021 నుండి27.4.2026 వరకూ | | ప్రతి సంవత్సరం వడ్డీ<br>ఏప్రిల్ 27న రూ.54,961/-<br>తిరుమలగిరి పోస్టాఫీసు<br>చెల్లిస్తుంది. |
| 02 | తిరుమలగిరి పోస్టాఫీసు,<br>ఐదు సంవత్సరాల టైం డిపాజిట్<br>రూ.13,00,000/-<br>అక్కౌంటు నంబరు 20054717024<br>**12.11.2022 నుండి 12.11.2027** | | ప్రతి సంవత్సరం వడ్డీ నవంబరు<br>12న వడ్డీ రూ 89,313/-<br>తిరుమలగిరి పోస్టాఫీసు<br>చెల్లిస్తుంది. |
| 03 | ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్,<br>సైనిక్‌పురిలో జీవితసభ్యత్వం గల<br>ఫెక్సీ-ఫిక్స్‌డ్ డిపాజిట్ ఖాతాలో<br>12.1.2026 నాటి నిల్వలు<br>**రూ.1,56,452.30** | 04 | ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్,<br>సైనికపురిలో ఫిక్స్‌డ్ డిపాజిట్<br>నంబరు 0975632<br>**రూ.5,99,638/-**<br>**12.11.2023 నుండి**<br>**12.11.2026 వరకూ** |
| 05 | ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్,<br>సైనికపురిలో వార్షిక సభ్యత్వంతో<br>గల సేవింగ్స్ ఖాతా నంబరు<br>27973లో 12.1.2026 నాటి నిల్వలు<br>మొత్తం -**రూ. 1,61,488.28** | 06 | ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్,<br>సైనికపురిలో ఫిక్స్‌డ్ డిపాజిట్<br>నంబరు 0538187<br>**రూ. 2,55,211/-**<br>**06.12..2022 నుండి**<br>**30.7..2026 వరకూ** |

పోస్టాఫీసు, ఐ.ఓ.బి. సైనిక్‌పురిలలో ఫిక్స్‌డ్ డిపాజిట్‌లు, సేవింగ్స్ అక్కౌంటుల్లో మొత్తం రూ. 32,72,789.58/-. పోస్టాఫీసుల్లో వున్న ఫిక్స్‌డ్ డిపాజిట్‌లపై ప్రతి ఏడాది ఏప్రిల్/నవంబరులలో రూ1,44,274/- వడ్డీ రూపంలో లభిస్తోంది. బ్యాంకు ఎఫ్‌డిలపై వచ్చే వడ్డీని ఇప్పటి వరకూ అసలుకే జమ చేయడమౌతోంది. లోటు బడ్జెట్ కారణంగా ఇకపై ఎఫ్‌డిలపై వడ్డీని కూడా వినియోగించవల్సి వస్తుందేమో. స్పందించగలరు.

**1962 నవంబరు 3న ప్రాక్-పశ్చిమ సమావేశాల సందర్భంగా తన ప్రేమికులను ఉద్దేశించి ఇచ్చిన సుదీర్ఘ సందేశం.**

# మీరందరూ నా పిల్లలు

- ❖ నేను మీకు ఎలాంటి సందేశాలు ఇవ్వనని పలుమార్లు చెప్పాను.
- ❖ ఐనప్పటికీ, నాకు ఇష్టంలేని పనినే తిరిగి చేయవల్సి వస్తోంది.
- ❖ ఇలా ఎందుకు జరుగుతోందంటే, మీలో చాలామంది నాకు ఇష్టంలేని
- ❖ పనిని చేస్తున్నారు కాబట్టి, నేడు తిరిగి నా సందేశాన్ని ఇవ్వవల్సివస్తోంది.
- ❖ అవతారుడు తన ప్రేమికులకు ఇచ్చిన కడపటి సుదీర్ఘ సందేశం.
- ❖ ఆసాంతం శ్రద్ధగా చదవాల్సిన అమృత వాక్కులివి.
- ❖ ఇకపై బాబావారి మాటల్లోనే చదువుకుందాం!

## నా ప్రియమైన కార్యకర్తలారా!!

**ముందుగా సిద్ధంగా ఉంచిన బాబావారి ఈ సందేశాన్ని ఇంగ్లీషులో అమెరికన్ ప్రేమికుడైన** డార్విన్ షా బిగ్గరగా స్పష్టంగా చదివాడు. అనంతరం తెలుగు, హిందీ, మరాఠీ భాషల్లో అనువదించారు. **నిన్నటి రోజున మీరు ఆశించినట్లు "మీరందరూ నా పిల్లలు" అనే అంశంపై నా సందేశం ఇచ్చాను. మీరందరూ నా పిల్లలు. మనం అందరం ఒకే కుటుంబం. ఒక తండ్రి బిడ్డలం అని** చెప్పినప్పటికీ, వాస్తవానికి మీ మధ్య చక్కని ప్రేమతో కూడిన



బాబావారి సందేశాన్ని చదువుతున్న డార్విన్ షా

బంధుత్వ వాతావరణం లేదు. ఒక తండ్రి యొక్క నిజమైన పిల్లలు ఒకరినొకరు చిరునవ్వులు, కౌగిలింతలతో మాత్రమే సరిపెట్టుకోరు. వారి నడుమ ద్వేషం – పగ వంటి భావనలు లేశమాత్రం కూడా ఉండవు. వారందరూ హృదయపూర్తిగా ఒకరి క్షేమాన్ని మరొకరు కోరుకుంటారు. అవసరం వస్తే, వారెంతటి త్యాగం చేయడానికైనా వెనుకాడరు. మీరు గనుక నన్ను మీ నిజమైన తండ్రిగా భావిస్తే, మీ నడుమ ఉన్న బేధాభి ప్రాయాలు, మీ వ్యక్తిగత సమస్యలన్నింటినీ నా ప్రేమ మహాసముద్రంలో కరిగిపోయేలా చేయండి.

**మీరందరూ నా సత్య – ప్రేమ సందేశాన్ని వ్యాప్తి చేయడంలో ఎనలేని కృషి చేస్తున్నారు.** తూర్పు – పశ్చిమ దేశాలలో మీలో చాలామంది నా నామవ్యాప్తిలో నిమగ్నమై ఎంతో కష్టపడుతున్నారు.కొందరు పత్రికలు నడుపుతున్నారు. కొందరు బాబా సాహిత్య ప్రచురణలు చేస్తున్నారు. మరికొందరు ప్రత్యేక సమావేశాలు, సహవాస్‌లు నిర్వహిస్తున్నారు.

**మీ తీరిక సమయాన్ని నా కోసం వెచ్చిస్తూ, సహవాస్ కార్యక్రమాలలో పాల్గొనేందుకై** సుదూర ప్రాంతాలు పర్యటిస్తున్నారు. మరికొంతమంది కార్యకర్తలు నా కోసం ప్రార్థనా మందిరాలు నిర్మిస్తున్నారు. ఆ ప్రార్థనా మందిరాలలో నా నిలువెత్తు విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. ఐతే, నాకు ఆశ్చర్యం వేసే విషయం ఏమంటే, “నా సత్య – ప్రేమ సందేశాల వ్యాప్తిలో మీరు నిర్వర్తిస్తున్న అనేక కార్యక్రమాలలో మీలో ఏ మేరకు సత్యం – ప్రేమ ఉన్నాయని? నాకు అనిపిస్తోందన్నారు బాబా.

**మీ హృదయాలలో ఒకరిపట్ల మరొకరికి చక్కని సోదర భావం లేకపోతే, నా సత్య–ప్రేమ** సందేశాలపై మీరు చేసే ప్రసంగాలు, నా పేరిట మీరు ప్రచురించే పత్రికలు లేదా బాబా సాహిత్యం, పలు సహవాస్‌లలో పాల్గొనేందుకై మీరు ప్రయాణించే మైళ్ళ కొలది దూరం అంతా వృధా అని బాబా స్పష్టం చేసారు. నా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అన్ని సంస్థలు, నా ప్రతిమలు, విగ్రహాలు ఉంచిన ప్రార్థనా భవనాలు అన్నీ ఖాళీ జాగాలతో సమానం. అక్కడ మీరు ఉంచిన విగ్రహాలు వేరెవరివో (నావి కాదు) అని బాబా వ్యాఖ్యానించారు.

**ఇంతకాలం మీరు చేస్తున్న పనులు చూస్తూ నేను చాలా ఓపికగా, ఉదారంగా ఉన్నాను.** ఎందుకో తెలుసా? ఇప్పటిదాకా మీరందరూ నా ప్రేమలో చిన్న పిల్లలు. పిల్లలు ఆడుకోవడానికి ఏదో ఒకటి ఇవ్వాలి కదా! ఐతే, నేడు మీరు పెద్దవాళ్ళయ్యారు. మీరు చేస్తున్న పనుల కంటే కూడా మరెంతో గొప్ప పనిని మీరు చేయ్యాల్సింది ఒకటుందని మీరు గ్రహించాలి. ఆ గొప్ప పని ఏమిటో దాని గురించి మీ హృదయాంతరాళ్ళలో అన్వేషించాలి. ఇది మీరు ఇప్పటి వరకూ చేస్తున్న పనికి భిన్నమైనది కాదు. మీరు ఇప్పటిదాకా చేస్తున్న పనినే మరో విధంగా, ఒక దిద్దుబాటు చర్యగా చేపట్టాలి.

**అదేమంటే, నా కోసం మీరెంతగా కష్టపడి పనిచేస్తారో, అంతగా మీలో మీరు "నేను"** చేస్తున్నాననే భావానికి అత్యంత తక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. మీరు ఒక్క విషయం బాగా గుర్తుంచుకోవాలి. నా పనిని నేను స్వయంగా చేసుకోగలను. కేవలం ఒకేఒక్కడు, ఎవరైతే భగవంతునితో ఒక్కడైన వ్యక్తి మాత్రమే "అందరికీ సేవ" చేయగలడు.

**ఐతే, నా కోసం పనిచేయడానికి మీకు నేనొక అవకాశం ఇచ్చాను. తద్వారా మీ ప్రతిభను,** మీ శక్తిసామర్థ్యాలు నిస్వార్థంగా ఉపయోగించుకుంటూ, మీరు నాకు మరింత చేరువయ్యేందుకు ఇదొక అవకాశం. మీరు నా కోసం పనిచేయడం ద్వారా మీరెందరికో సహాయపడుతున్నామని, దీనివల్ల వారందరికీ లాభం చేకూరుతోందని ఎన్నడూ భావించవద్దు. మీ ప్రతిభతో ఇతరులను నా వద్దకు తీసుకురావడంలో సహాయపడటం ద్వారా మీరెంతగానో లాభిస్తున్నారని తెలుసుకోండని, బాబా అన్నారు.

## నా పని – మీకిచ్చిన అవకాశం

❖ **నా పని మీరు చేస్తున్నారంటే,**
**అది నేను మీకిచ్చిన ఒక అవకాశం.**
**ఐతే, ఆ పని చేసేటప్పుడు,** "నేను లేదా మేం చేస్తున్నామని" భావిస్తే,
మీరు నా నుండి, నా పని నుండి దూరం కావడానికి మీరు అనుమతిస్తున్నట్లే.

❖ **నేను లేదా మేము చేస్తున్నాము అనే భావన లేకుండా,**
ఇది అవతారుని కార్యం అని భావిస్తూ,
నా పనిని మీ ముందు ఉంచి, ఆ కార్యక్రమాన్ని చేపడితే,
ఏదైనా కొన్ని ఒడిదుడుకులు ఎదురైనా,
చేపట్టిన కార్యక్రమం విజయవంతంగా ముగుస్తుంది.

❖ **చేపట్టిన కార్యక్రమం సక్రమంగా జరగడం లేదంటే,**
**మీరు చేపట్టిన పనికి, దాని లక్ష్యానికి** నడుమ
మేము లేదా నేను మధ్యలో తోడయినట్లేనని, బాబా అన్నారు.

**నా పని చేయడం ద్వారా క్రమేణా మీలో "నేను" అనే భావన తొలగిపోతుంది.**

**ఇదేమి మీ బలహీనత కాదు. ఇది మీ బలానికి సంకేతంగా నిలుస్తుంది. తద్వారా మీరు** నా ప్రేమలో పరిణితి చెందుతారు. నేడు వున్న మీ స్థితిలో నిజమైన ప్రేమ అంటే ఏమిటో మీకు తెలియదు. నా కార్యక్రమాలను నిర్వహించవల్సిన రీతిలో నిర్వహించడం ద్వారా నా ప్రేమలోని మాధుర్యాన్ని మీరు చవి చూడగల్గుతారు. చక్కని పరిణితి సాధిస్తారు.

ఆ క్రమంలో మీరు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న, మీరు ఎంతోకాలంగా వెదుకులాడుతున్న మధురానుభూతిని, నేను మీకు ఒక్క క్షణంలో అందజేయగలను, అని బాబా తన సందేశం ముగించారు.

## బాబా ప్రేమికులందరికీ ప్రాత:స్మరణీయం

**బాబా తన దివ్య సందేశం ద్వారా తన పిల్లలకు చెప్పవల్సిన మాటల్ని సూటిగా చెప్పారు.** ఎలాంటి అరమరికలు లేకుండా, నిక్కచ్చిగా చెప్పారు. ప్రాక్-పశ్చిమ సమావేశాలు ప్రారంభం నుండి, అంటే 1962 నవంబరు 1 నుండి, బాబా తన ప్రేమికులు తనను ప్రేమించడంలో మార్పు రావాలని హెచ్చరిస్తూనే వున్నారు. బాబావారి ఈ సందేశం ప్రతి ఒక్కరికీ నిత్య స్మరణీయం కావాలి. ❖

## జంటనగరాలలో ప్రత్యేక వేడుకలు

2025 క్రిస్మస్ వేడుకల సందర్భంగా ప్రతి ఏడాది మాదిరి శ్రీ మలకపల్లి పన్నగేశ్వరరావు గారింట్లో డిసెంబరు 25న ఉదయం 6 నుండి 7 వరకూ సికింద్రాబాద్‌లోని ప్రధాన వీధుల గుండా బాబావారి చిత్రపటంతో నగర సంకీర్తన నిర్వహించారు.
అలాగే, 2025 సంవత్సరానికి వీడ్కోలు, నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సైనిక్‌పురిలో వున్న శ్రీ రాఘవ గారింట ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రేమిక సహవాస్‌లో బాబా ప్రేమికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా డిసెంబర్ 31 సా. 6 నుండి 8 వరకూ బాబా సత్సంగ్, రాత్రి 9 నుండి 12 గంటల వరకూ బాబా ఏకనామం, తిరిగి 2026 జనవరి 1 ఉదయం 6 నుండి 7 వరకూ నగర సంకీర్తన కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. శ్రీ జెయస్ఎన్ సుబ్రహ్మణ్యం బాబావారి సందేశాలపై ప్రసంగించారు. శ్రీ పిడుగు అప్పారావు కార్యక్రమాలను నిర్వహించారు.



# విశాఖలో మహిళా ప్రేమిక సహవాస్

వార్త పేజి 30లో







## జీవిత సభ్యత్వం

**2025 జనవరిలో పంపిన వారి వివరాలు**

| | | |
|---|---|---|
| 1 | శ్రీ చెక్క హరినాథ్, బి.ఎస్.ఎన్.ఎల్ | రు.1000/- |
| 2. | శ్రీ ఎస్. వీరయ్య, C/o వరప్రసాద్ | రు.1000/- |
| 3. | శ్రీమతి ఉషారాణి సుబుద్ధి, రూర్కేలా, ఒడిస్సా | రు.1000/- |

**మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 2000/-.**

**ఆన్‌లైన్‌లో పంపగోరువారు** శ్రీమతి శారద, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, సైనిక్‌పురి బ్రాంచి, సికింద్రాబాద్.

**SB A/C NO: 173201000029152,**

**IFSC CODE: IOBA 0001732.**

**మెహెర్‌బాబా పత్రిక వార్షిక సభ్యత్వం రూ. 150/-.**

**ఆన్‌లైన్‌లో పంపగోరువారు** శ్రీమతి శారద, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, సైనిక్‌పురి బ్రాంచి, సికింద్రాబాద్.

**SB A/C NO: 173201000027973,**

**IFSC CODE: IOBA 0001732.**

సభ్యత్వం పోస్టులో మనీ ఆర్డర్, బ్యాంకు చెక్కు, లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపగోరువారు ఈ క్రింది పోస్టలు అడ్రస్సుకు పంపవల్సింది.

**మా అడ్రస్:**

**ఎడిటర్, మెహెర్‌బాబా,**

**గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్,**

యాప్రాల్, ప్లాట్ నెం.32, జె.జె. నగర్ కాలనీ పోస్టు,

సికింద్రాబాద్-500087.

**ఫోన్: 99595-53218.**

**email: malladisukku@gmail.com**

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Caxton Printers, Lakdi-ka -Pul, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad. **Editor: D. Nirmaladevi**

**RNI No. APTEL/2002/7310, Posted at Patrika Channel, Nampally, Hyderabad**